ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone : 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120292

సంపుటి 3 :: సంచిక 250 | విజయవాడ, మార్చి 23, 1963 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

చందారేట్లు

	వెంటనే చెల్లిస్తే	పోస్టులో
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.80
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 331, విజయవాడ-2

నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం. 704
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

నాగార్జునసాగర్ వద్ద ఫెడరల్ యూనివర్సిటీ స్థాపన సమస్య

కేంద్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్టు అసెంబ్లీలో విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, మార్చి 22—

ఇండియా ప్రభుత్వం పూర్తి ఆర్థిక సహాయంతో నాగార్జున సాగర్‌వద్ద సెంట్రల్ లేదా ఫెడరల్ యూనివర్సిటీని ప్రారంభించే ప్రతిపాదన విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

అయితే, నాలుగవ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ఎప్పటికి సాధ్యం కాగలదో మంత్రి తెలియజేయలేదు.

గుంటూరులో నాగార్జునవిశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ఆర్థిక మంత్రి హామీ ఇవ్వడం గురించి ప్రస్తావించి, ఆ విషయాన్ని తెలియజేయాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నించారు.

విద్యామంత్రి బదులు చెబుతూ, నాగార్జునసాగర్‌వద్ద ఫెడరల్ యూనివర్సిటీని స్థాపించే ప్రతిపాదన కలదని పునరుద్ఘాటించారు.

గుంటూరులో స్థాపించదలచిన నాగార్జున యూనివర్సిటీ విషయమై విద్యామంత్రి స్పష్టమైన సమాధాన మివ్వలేదు.

నాగార్జునసాగర్ వద్ద నెలకొల్పదలచిన ఫెడరల్ యూనివర్సిటీమీ రాష్ట్రంలో నాల్గవ విశ్వవిద్యాలయంకాగలదని ఆయన అన్నారు.

వరంగల్లులో యూనివర్సిటీని ప్రారంభించాలని ప్రభుత్వం ప్రతిపాదించ లేదని మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

విజయనగరం కాలేజి విద్యార్థుల సమ్మె

శ్రీ ఎన్ వేమయ్య అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సమాధానమిస్తూ, కిందటి సంవత్సరం ఆగస్టు 23 వ తేదీన విజయనగరంలోని మహారాజా కాలేజి విద్యార్థులు తమ హాస్టల్ వార్డెన్ డాక్టర్‌ల ప్రవర్తనవల్ల విరసనగా సమ్మె చేశారని, ఈవ్యవహారాన్ని విచారణనిమిత్తం విద్యామంత్రికి నివేదించాలన్న విద్యార్థి సంఘ కార్యదర్శి సూచనను అధికారులు ఆమోదించగా, చాలా మంది విద్యార్థులు తరగతులకు హాజరైనారని తెలియజేశారు

అనుబంధ ప్రశ్నలకు విద్యామంత్రి బదులు చెబుతూ, విచారణవల్ల డాక్టర్ పై దర్యాప్తు తీసికొనవలసిన అవసరం లేకుండా పోయిందని తెలిపారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ హాస్టల్ విద్యార్థి ఒకరు తన కుటుంబానికి సంబంధించిన కారణాలవల్ల ఆత్మహత్యచేసికొన్నాడని, ఈ సంఘటన గురించి పోలీసులు కూడా విచారణ జరిపారని మంత్రి తెలిపారు.

ఈ హాస్టల్‌లో పనిచేస్తున్న డాక్టర్ తన విధులను సక్రమంగా నిర్వహించడం లేదని పెక్కు ఫిర్యాదులు కలవని సత్యులు చెప్పారు.

ఆత్మహత్య కేసుకు సంబంధించినంత వరకు "స్లీపింగ్‌పిల్స్"ను పరిమితికి మించి తీసికొనడంవల్ల విద్యార్థి మరణించాడని, ఆ విద్యార్థి ఆసుపత్రిలో చేరే లోగానే చనిపోయాడని మంత్రి ప్రకటించారు.

నానాటికీ వృద్ధి పొందే సెక్యూరిటీలలో మదుపు పెట్టండి
అచేతనమైన లోహంకోసం ధనాన్ని వ్యయం చేయకండి

17 రాజ్యాల జెనీవా సభ

సంపూర్ణ నిరాయుధీకరణపై చర్చ ప్రారంభం

జెనీవా, మార్చి 22 — 17 రాజ్యాల నిరాయుధీకరణ సభ సమావేశం మొదలు ఇక్కడ ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ అధ్యక్షతన ప్రారంభమైనది.

గత ఫిబ్రవరి 12న తేదీన తిరిగి ప్రారంభమైన ఈ సమావేశం సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యలపై చర్చ ప్రారంభించడం ఇదే ప్రథమం.

ప్రపంచంలో ఉద్రిక్తతను పదలించే నిమిత్తం "వార్సా" పంచి రాజ్యాలు, "నాటో" రాజ్యాల మధ్య నిర్యుద్ధ సంధి జరగవలెనన్న రష్యన్ ప్రతిపాదనను విస్తృత కమిటి చర్చించవలెనని బల్గేరియా ప్రతినిధి పేర్కొన్నారు

ఆయుధాలను తగ్గించడానికి అమెరికా లోగడ చేసిన ప్రతిపాదననే అమెరికా ప్రతినిధి చార్లెస్ స్టెల్లె తిరిగి మొన్న ప్రతిపాదించారు.

"ఇండో - నేపాల్ సంబంధాలు అభేద్యమైనవి"

నేపాలీస్ పత్రిక ఉద్ఘాటన

కలకత్తా, మార్చి 22 — ఇండియా, నేపాల్‌ల మధ్య వున్న అభేద్యమైన భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక సంబంధాల దృష్ట్యా అవి విడిగా వుండజాలవని ఇక్కడ నేపాల్ జాతీయులు ప్రచురిస్తున్న "నేపాల్ టుడే" అనే పక్షపత్రిక తాజా సంచిక తన సంపాదకీయంలో ఉద్ఘాటించింది.

"ఇండో - నేపాల్ సంబంధాలు" అన్న శీర్షిక క్రింద కేంద్ర హోంమంత్రి శ్రీ కాట్జు నేపాల్ పర్యటనను గురించి ప్రస్తావిస్తూ ఆ పర్యటన ఉభయ దేశాలమధ్య దౌత్య సంబంధాలు తెగిపోయే పరిస్థితిని నివారించిందని ఆ పత్రిక పేర్కొన్నది.

ఇండో - నేపాల్ సంబంధాలు ప్రస్తుతం దృఢతరంగా వున్నవని ఆ పత్రిక పేర్కొన్నది.



ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మార్షల్ సర్దార్ షావాలి మొన్న హైదరాబాద్ వచ్చినప్పుడు రాజభవన్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, గవర్నర్ శ్రీ నగేశ్ ప్రభృతులతో కలసి తీయించుకొన్న ఫొటో

రాయలసీమలో ఆరుబయలు జైలు

ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీనరసింహారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

అలవాటుపడిన నేరస్థులను, సంస్కరించడం కష్టసాధ్యమని గాని, అసాధ్యమనిగాని భావించబడిన నేరస్థులను అనిపాబాద్‌లోని జిల్లా జెయిలు వంటి చోట విడిగా వుంచాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

జెయిళ్ళశాఖ పద్దుకింద రూ 68,7500 లను మంజూరు చేయవలసిందిగా ఆయన నేడు అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ రక్షణ శాఖ అవసరాలు కూడా తీరేటట్టుగా జెయిళ్ళలో ఖైదీలు పాల్గొనే పరిశ్రమలను పునర్వ్యవస్థీకరించే విషయం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రతించడం జరుగుతుందని చెప్పారు.

జెయిళ్ళలోని కార్మికులకు రాష్ట్రమంతటా ఒకే విధమైన వేతనాలను నిర్ణయించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు

న్యాయ జెయిల్స్ శాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగం పూర్తి పాఠమిది:

ఆంధ్ర ప్రదేశ్‌లోని జైళ్ళ పరిపాలనా వ్యవస్థను స్థూలంగా జైళ్ళు, పునరుద్ధరణ సంస్థలు, అనే శీర్షికల క్రింద వర్గీకరించవచ్చు.

జైళ్ళు, పొలీసును వంటివి. నర్సిఫైడ్ స్కూళ్ళు, బోర్స్టల్ స్కూళ్ళు.

జైళ్ళ వయోజన ఖైదీలను నిర్బంధంలో వుంచడంకోసం, నర్సిఫైడ్ స్కూళ్ళు బాలనేరస్థులకోసం, బోర్స్టల్ స్కూళ్ళు కౌమారస్థ వారికోసం ఉద్దేశించబడినవన్న విషయం అందరకు తెలిసిందే. ఇకపోతే పొలీసు వద్దతి అనేది కూడా అనుబంధంలో వున్నది. ఇది అధునికము, శాస్త్రీయము

[మిగతా 3 వ పేజీలో]

ఇండియాకు పశ్చిమ రాజ్యాల సైనిక సహాయం

ఆంగ్లో-అమెరికన్ సంప్రతింపులపై నివేదిక ఇంకా పూర్తికాలేదని కెనెడీ వెల్లడి

వాషింగ్టన్, మార్చి 22—

ఇండియాకు సైనిక సహాయం చేసే విషయమై ఆంగ్లో-అమెరికన్ సంప్రతింపులపై నివేదిక ఇంకా పూర్తి కాలేదని ప్రెసిడెంట్ కెనెడీ నిన్న ఇక్కడ చెప్పారు.

గత ఏడాదిలో చైనా జరిపిన దురాక్రమణ దృష్ట్యా ఇండియా సైనికావసరాలను గురించి ఇటీవల ఆంగ్లో-అమెరికన్ ప్రతినిధి వర్గాల సర్వే ఫలితాలను తెలియజేస్తూ అని నిన్న జరిగిన ఒక పత్రికాగోష్ఠిలో ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు కెనెడీ పైవిధంగా సమాధానం చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదురుతుందని తాను ఎక్కువగా ఆశించడం లేదని, అయితే సంతృప్తికరమైనపరిష్కార మార్గానికి అమెరికా ప్రయత్నాలు చేస్తూనే వుంటుందని కెనెడీ మరొక ప్రశ్నకు బదులు చెప్పారు.

బెర్లిన్ సందర్శన

తన యూరప్ పర్యటన సందర్భంలో బెర్లిన్ కూడా సందర్శించగలనని ప్రెసిడెంట్ కెనెడీ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

ఇటలీ, పశ్చిమ జర్మనీలకు తాను వచ్చే జూన్‌లో వెళ్ళ వచ్చునని, ఆ సందర్భంలోనే బెర్లిన్ కూడా వెళ్ళగలనని ఆయన చెప్పారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం శ్రీమతి కెనెడీ బెర్లిన్ వెళ్ళకపోవచ్చు. ఆమె ఇటలీ వరకు ప్రెసిడెంట్ కెనెడీతోపాటు వెడతారు.

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌తో సంభాషణలు జరపడానికి ప్రెసిడెంట్ కెనెడీ బాన్ వెళ్ళినప్పుడు ఆయనతోపాటు శ్రీమతి కెనెడీ వెళ్ళరని వైట్‌హౌస్‌లో తెలియవచ్చింది.

ప్రెసిడెంట్ కెనెడీ తన పర్యటనను లండన్‌లో ప్రధాని మాక్మిలన్‌తో సంభాషణలు జరపడంతో ముగింపవచ్చునని ఊహాగానాలు జరుగుతున్నాయికాని అట్టి కార్యక్రమాన్ని రూపొందించలేదని వైట్‌హౌస్ ఉద్యోగులు వెల్లడించారు.

సమష్టి అణ్వస్త్ర దళం

నాటో రాజ్యాల మంత్రులు వచ్చేమే మాసంలో అట్టావాలో సమావేశమయ్యే నాటికి బ్రిటన్ ప్రతిపాదించిన సమష్టి అణ్వస్త్ర దళం ఏర్పాటు విషయంలో కొంత అభివృద్ధి జరగవచ్చునని ప్రెసిడెంట్ కెనెడీ చెప్పారు

సమష్టి అణ్వస్త్ర దళాన్ని అమెరికా ప్రతిపాదనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలా లేక మిశ్రమ సిబ్బందితో ఏర్పాటుచేయాలన్న సమస్యపై ఒక స్పష్టమైన అవగాహనకు కూడా రాగలమని ఆయన చెప్పారు.

1975 నాటికి 15 లేక 20 దేశాలకు అణ్వస్త్రాలు వుండవచ్చునని, అప్పటికి రష్యాతో అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై ఒక ఒప్పందం కుదుర్చుకొనడానికి అమెరికా తన కృషిని కొనసాగిస్తుందని ఆయన అన్నారు

మధ్యఅమెరికన్ రాజ్యాల సమావేశం నుంచి తిరిగి వచ్చిన 24 గంటలలో ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విషయాలు తెలియజేశారు.

కమ్యూనిస్టు విద్రోహక చర్యలనుంచి తమను రక్షించుకొనే నిమిత్తం అవసరమైతే

[మిగతా 2 వ పేజీలో]

టిబెట్‌లో చైనా సేనల సమీకరణ

లోకసభలో ప్రకటన చేయడానికి నెహ్రూ సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 22— టిబెట్‌లో చైనా పెద్దఎత్తున సేనలను సమీకరిస్తున్నదన్న విషయమై ప్రధాని నెహ్రూ నేడుగాని లేదా రేపుగాని లోకసభలో ప్రకటన చేస్తారని స్పీకర్ శ్రీ హుకమ్‌సింగ్ తెలియజేశారు.

రాపూరువద్ద బస్సుపై దాడికి దారితీసిన పరిస్థితులు

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

నెల్లూరు జిల్లా, రాపూరువద్ద బస్సుపై జరిగిన దాడి ఆ సమీపంలోని పొట్టెపాలెం గ్రామానికి చెందిన వివాదానికి సంబంధించినదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

శ్రీ జి. సి. కొండయ్య ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్‌కు బదులు చెబుతూ ముఖ్యమంత్రి పై విధంగా తెలిపారు.

పిచ్చిరెడ్డి అనే కమ్యూనిస్టు ఆ గ్రామానికి వెళ్ళి, అక్కడ స్థిరనివాస మేర్పరచుకొనువరకు ఆ గ్రామం శాంతియుతంగా వుండేదని. పిచ్చిరెడ్డి ఆ గ్రామంలో లేబర్ పార్టీలు ప్రారంభించడంలో అశాంతిరేగినదని ముఖ్యమంత్రి అన్నారు.

రైతులు, కూలీలు పరస్పరం కేసులు పెట్టుకొన్నారని ఆయన తెలియజేశారు.

ఈ నెల తొమ్మిదవ తేదీన రైతులు కోర్టుకు హాజరయి బస్సులో తిరిగివస్తుండగా బస్సును పిచ్చిరెడ్డి, అతని వర్గానికి చెందినవారు బస్సును ఆటకాయించారని, రైతులను బస్సునుంచి క్రిందికిలాగి కర్రలతోను, రాళ్ళతోను కొట్టారని ముఖ్యమంత్రి తెలియజేశారు

ఈ సంఘటన జరుగు సమయంలో బస్సులో ఇద్దరు న్యాయవాదులు, కొందరు పోలీసు ఇన్‌స్పెక్టర్లు కూడా వున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

పోలీసులు చర్య గైకొన్నారని, కేసును నమోదుచేశారని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో పిచ్చిరెడ్డి, మరి 24 మందిని అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు.

కాల్ అటెన్షన్ తీర్మానంపై శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ, ఈ గ్రామంలో వివాదాలు గ్రామ ముఖులకు మాత్రమే పరిమితమై లేవని, ఆ ప్రాంతంలో అశాంతి రెచ్చగొట్టడానికి కమ్యూనిస్టులు సాగిస్తున్న చర్యలలో అంతర్భాగమని అన్నారు. ఇలాక్కడే సంఘటన కాదనికూడా ఆయన తెలిపారు.

ఒక రాజకీయ పక్షం అశాంతిని రెచ్చగొట్టాలని యత్నించడం దృష్ట్యా ఈ వ్యవహారంపై ప్రత్యేక శ్రద్ధ గైకొనాలని ఆయన సూచించారు.

ఉత్తరప్రదేశ్ విధానసభ

ఇద్దరు సోషలిస్టు సభ్యుల సస్పెన్షన్

లక్నో, మార్చి 22—ఉత్తరప్రదేశ్ విధాన సభలోని ఇద్దరు యునైటెడ్ సోషలిస్టు సభ్యులు శ్రీ ఎన్. ఎస్. నారాయణ పాండే, శ్రీ మేనేజర్ సింగ్‌లను ఒక నెల రోజులపాటు సస్పెండు చేయడానికి నిశ్చయించారు.

ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

ఈ ఇద్దరు సభ్యులను పెద్ద గందరగోళం మధ్య సభనుంచి తొలగించారు.

శ్రీ పాండేను సభనుంచి వెళ్ళవలసిందిగా స్పీకర్ ఆజ్ఞాపించారు. ఆయనను సభనుంచి తొలగించడానికి కౌన్సిల్ హౌస్‌గార్డ్సును మార్షల్ పిలిపించారు.

మార్షల్ చెప్పగానే ఆయన వెంట శ్రీ మేనేజర్ సింగ్ వెళ్ళిపోయారు.

విరామ సమయం అనంతరం సభ తిరిగి సమావేశం కాగానే, ఇద్దరు సభ్యుల సస్పెన్షన్ వల్ల నిరసనగా యునైటెడ్ సోషలిస్టు పార్టీ, జనసంఘం, స్వతంత్ర సభ్యులు సభనుంచి వాకౌట్ జరిపారు.

మద్రాసుకు ఆంధ్ర నదుల మిగులు నీరు

ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి యత్నిస్తున్నట్టు మంత్రి రామయ్య వెల్లడి

మద్రాసు, మార్చి 22—

మద్రాసు అవసరాల నిమిత్తం మిగులు నీటిని మళ్ళించే విషయమై పొరుగు రాష్ట్రాలతో ఒప్పందానికి రావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని నేడు మద్రాసు అసెంబ్లీలో పర్యాటక మంత్రి శ్రీ వి. రామయ్య తెలియజేశారు.

ఈ విషయంలో జాగరూకతతో కూడిన వైఖరిని అవలంబించడం అవసరమని, ఇందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళికలో ఒక కోటి రూపాయల సొమ్ము మేరకు నామమాత్రమైన కేటాయింపు జరిపామని ఆయన అన్నారు.

అసెంబ్లీలో ఇరిగేషన్ బడ్జెటు డిమాండును ప్రతిపాదిస్తూ, ఆంధ్రరాష్ట్ర నీటిజనతో రాష్ట్రాల పునర్నిర్మాణంతో మద్రాసు రాష్ట్రంలో వినియోగించదగు నీటి వనరులు పరిమితమైనవని, రాష్ట్రంలోగల పెద్ద నదుల నీటిని ఈ వరకే వినియోగంలోకి తీసికొనడం జరగడమే అందుకు కారణమని శ్రీ రామయ్య వివరించారు.

కృష్ణానదీ జలాల గురించి తెలియజేస్తూ, ఈ నదిలోనేకాక గోదావరిలో కూడా లభించగల నీటిని గురించి విచారణ జరపడానికి ఇండియా ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది. లోగడ నిర్మించిన ప్రాజెక్టులు మాత్రమే కాక వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ప్రాజెక్టులకు కావలసిన నీటి గురించి కూడా ఆ కమిషన్‌వారు పరిశీలించారని, వారు ఇండియా ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించారని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని, ఇది మున్నిత్తమైన సమస్య అనడంలో సందేహం లేదని, మద్రాసుకు ఎంత నీటిని సరఫరా చేసుకొనడానికి వీలు వుంటే అంత మేరకు సాధించడానికి అన్ని విధాలా కృషి జరుపుతున్నామని ఆయన తెలిపారు.

ప్రతి తాలూకాకు ఒక భూమి తనఖా బ్యాంకు

అసెంబ్లీలో సహకార మంత్రి ప్రకటన

ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం కృషి చాలవరకు విజయవంతమైనదని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

ప్రతి తాలూకాకు ఒక భూమి తనఖా బ్యాంకును ఏర్పాటు చేయడం ప్రభుత్వం విధానమని, ఈ లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వం కృషి చాలవరకు ఫలవంతమైనదని ఆర్థిక, సహకార శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, పుంగనూరుకు ప్రత్యేకమైన భూమి తనఖా బ్యాంకును ఏర్పాటు చేసే తలంపు ప్రభుత్వానికి లేదని, మదనపల్లి బ్యాంకు డైరెక్టర్ బోర్డువారు తమ బ్యాంకు జూనిస్‌డిక్షన్ నుంచి మోతుకూరు, రాయల్చేరువు ఏర్పాటులు చేయనున్న భూమి తనఖాబ్యాంకు కిందకు తీసికొని రావడానికి నిశ్చయించడం అందుకు కారణమని తెలిపారు.

ఏడెన్‌లో సోమాలి దౌత్యకార్యాలయం మూసివేత

ఏడెన్, మార్చి 22—బ్రిటన్ సోమాలియాల మధ్య దౌత్య సంబంధాలు రద్దయిన ఫలితంగా నిన్న ఇక్కడ సోమాలి కాన్సులేట్ జనరల్ తమ కార్యాలయాలను మూసివేశారు

తాము ఇక్కడ శనివారం వరకు వుండగలమని ఆరోజునే సోమాలి రాజధాని మొగదిషుకు వెళ్ళగలమని ఆ కార్యాలయోద్యోగి ఒకరు చెప్పారు.

తిరునల్వేలి జిల్లా బంగారు పని వారలు సాగుబడి నిమిత్తం తమకు ప్రభుత్వపు పోరంబోకు భూములను కేటాయించాలని కోసినట్టు కోవిల్‌పట్టి వార్త.

"అరెరే! తీర్థం కుక్క గ్రహానికి పోయి రెట్టు తీసుకుందామనుకుంటే, అక్కడ చాలా పేడిట!"

1963 మార్చి 23 శనివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ త్రయోదశి
త్రయోదశి: రా॥ 12.28
దస్మి: మ॥ 10.32
వర్జ్యం: సా॥ 5 9 నుంచి 6-37 వరకు

1963 మార్చి 24 ఆదివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ చతుర్దశి
చతుర్దశి: రా॥ 9 16
శతభిషం: ఉ॥ 8-25
పూర్వాభాద్ర: రా॥ 5-48
వర్జ్యం: మ॥ 2-10 నుంచి 3-35 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

కాశ్మీర్ సమస్య

చైనా ప్రమాదం దృష్ట్యా ఇండియాకు సైనిక సహాయాన్ని కొనసాగించవలసిన అవసరం వుందని అమెరికా ఉప విదేశాంగ మంత్రి అవెరిల్ హారిమన్ మొన్న పునరుద్ఘాటించారు. అయితే, ఇండియా, పాకిస్తాన్‌ల విభేదాలు పరిష్కారం కావడం మీదనే భారత ఉపఖండం భద్రత ఆధారపడివుందని అమెరికా అభిప్రాయమైనట్టు ఆయన మరొకసారి వక్కాణించారు.

ఇండియాపై చైనా దాడి జరిపి నప్పటినుంచి అమెరికా ఈ విషయాన్ని నొక్కి చెబుతూనే వున్నది. చైనాతో అనుకోకుండా శత్రుత్వం తటస్థించినప్పటినుంచి ఇండియా కూడా పాకిస్తాన్‌తో సంబంధాలను అభివృద్ధి పరచుకొనడంపై ప్రత్యేక శ్రద్ధ వహించింది. విభేదాలకు ప్రధాన కారణమైన కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనడానికి పాకిస్తాన్‌తో ముఖాముఖి చర్చలకు అంగీకరించింది. రావల్పిండిలోగాని, మొన్న కలకత్తాలోగాని చర్చలు భగ్నం కాకుండా కొనసాగడానికి, వచ్చేనెల కరాచీలో కొనసాగనుండడానికి ఇండియా ప్రదర్శించిన నిగ్రహం, పట్టుదలే కారణం. చైనాతో తనకు లేని సరిహద్దుపై ఒడంబడిక కుదుర్చుకున్న, కాశ్మీర్ మొత్తంగా తనకు చెందాలని గొంతెమ్మ కోర్కె కోరిన ఉద్రేకాలకు లోనుకాకుండా చర్చలు కొనసాగించింది.

ఇండియా చూపుతున్న సహనాన్ని, సౌమనస్యాన్ని అమెరికా గుర్తించే వుండాలి. అయినా, ఇండియాకు సైనిక సహాయం ప్రసక్తి వచ్చినప్పుడల్లా కాశ్మీర్ సమస్యను, ఇండో-పాక్ సంబంధాల అభివృద్ధి అవశ్యకతను అమెరికన్ అధికారులు ప్రస్తావించడం జరుగుతున్నది. భారత ఉపఖండం ఐకమత్యం పట్ల, భద్రతపట్ల అమెరికాకు గల ఆసక్తి కిది తార్కాణమే కావచ్చు. కాని, కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా మిగిలిపోవడానికి పాకిస్తాన్ కంటె ఇండియాదే ఎక్కువ బాధ్యత అనే ధ్వని వున్నట్టు అనుమానం కలగడం సహజం.

కాశ్మీర్ 1947 లోనే ఇండియాలో రాజ్యాంగ విహితమైన పద్ధతిలో విలీనమైంది. దానిపై పాకిస్తాన్ దాడిచేసి కొంతభాగం ఆక్రమించుకున్నది. ప్లెబిసైట్ జరగడానికి ముందు పాకిస్తాన్ సేనలు కాశ్మీర్‌నుంచి వైదొలగాలని భద్రతాసంఘం చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించి ఇన్నాళ్లుగా అక్కడ తిష్ఠవేసుకుని కూర్చుంది. ఇప్పుడు తన దురాక్రమణ క్రింద వున్న వేలాది చదరపు మైళ్ళ భూభాగాన్ని అక్రమంగా చైనాకు ధారపోసింది. ఇంత జరిగినా, ఇండియా యుద్ధ విరమణ భగ్నం కాకుండా నిగ్రహంతో ప్రవర్తించింది. కాశ్మీర్‌పై సార్వభౌమాధికారం తనదే అయినప్పటికి, యుద్ధ విరమణ శ్రేణి ప్రాతిపదికగా సమస్యా పరిష్కారానికి అంగీకరించింది. పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలకోసం కాశ్మీర్‌లో కొంత భాగంపై తన సార్వభౌమాధికారాన్ని వదలుకొనడానికి ఇండియా సిద్ధపడిందనే గదా దీని అర్థం? ఇంతకంటె అధిక త్యాగం చేయడం అంటే, మొత్తం కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు కట్టబెట్టడమే కాదా? అది సంభవమా?

ఏ కమ్యూనిస్టు రాజ్యం విస్తరణ కాంక్షను అరికట్టడానికి అమెరికా సియాటో కూటాన్ని నెలకొల్పి దానిలో పాకిస్తాన్‌ను చేర్చుకున్నదో, ఆ కమ్యూనిస్టు దేశంతోనే పాకిస్తాన్ ఇప్పుడు మైత్రిని నెరపుతున్నది. ఆ మైత్రి శాశ్వతమని చెబుతున్నది. కాశ్మీర్ సమస్య ఒకవేళ పరిష్కారమైనా చైనాకు వ్యతిరేకంగా ఇండియాతో చేరబోనని బెదరిస్తున్నది. పాకిస్తాన్ చైనాతో సరిహద్దు ఒడంబడిక కుదుర్చుకొనడానికి కారణం ఇండియాపట్ల దానికి గల ద్వేషమేనని భారత ప్రభుత్వం మొన్న ప్రచురించిన కరపత్రంలో స్పష్టం చేసింది. ఈ స్థితిలో భారత ఉపఖండం భద్రతకు ఇండియా, పాకిస్తాన్‌ల ఐక్య సంఘటన సాధ్యమనే అమెరికా ఇంకా ఆశిస్తున్నదా?

ఒక దొంగతనం కేసు సందర్భంలో అనుమానంపై అరెస్టు చేయబడిన ఒక పోలీస్ తనను లాకప్‌లో వుండగా అవమానపరచినట్టు చేసిన ఆరోపణపై అలెప్పీ జిల్లాలోని ఒక పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండు చేసినట్టు తిరువేంద్రం వార్త.

సహారాలో ఫ్రాన్సు చే అణ్వస్త్ర పరీక్ష

జెనీవా విరాయుధీకరణ సభలోని అలీన, కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధుల విరసన

జెనీవా, మార్చి 22—

సహారాలో ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్ష జరిపి దన్న వార్తలను పురస్కరించుకొని 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో పాల్గొంటున్న అలీన, కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు ఫ్రెంచి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు.

ఈ విరాయుధీకరణ మహాసభలో ఫ్రాన్సు పాల్గొనడంలేదు

ఈ అణ్వస్త్రపరీక్షపై పాశ్చాత్య రాజ్యాలు మౌనంగా వుండడంవల్ల దాన్ని అమెరికా, బ్రిటన్‌లు ఆమోదించినట్టు కానవస్తున్నదని సోవియెట్ యూనియన్ ప్రతినిధి జరాప్కిన్ చెప్పారు.

వచ్చిన రాజ్యాల సైనిక కూటానికి ఫ్రాన్సు ఈ విధంగ తోడ్పడిందని ఆయన అన్నారు.

ఈ అణ్వస్త్ర పరీక్ష ఆఫ్రికన్ ప్రజల భద్రతకు ప్రమాదకారి అని ఆఫ్రికన్ భూభాగాన్ని ఫ్రాన్సు ఆక్రమించిందని అరబ్ రిపబ్లిక్, ఇథియోపియా దేశాల ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు.

ఈ విరాయుధీకరణ సభలో పాల్గొనుచున్న నాలుగు పాశ్చాత్యదేశాలలో ఒకటైన కెనడా ప్రతినిధి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ అణ్వస్త్ర పరీక్ష జరిగినా తాము ఖండిస్తామని, ఈ అణ్వస్త్ర పరీక్షవల్ల మరి కొన్ని దేశాలు కూడా పరీక్షలు జరిపే అవకాశం ఏర్పడిందని అన్నారు.

అణ్వస్త్ర పరీక్షలు జరపడం ప్రస్తుత తరలవాం వల్లేకాక భావితరాలవారి పట్ల కూడా అపరాధం చేసినట్టు కాగలదని అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి పేర్కొన్నారు.

మిగిలిన అణ్వస్త్ర రాజ్యాలు తమ సొంత భూభాగాలలోకాని, సముద్రాలపై కాని అణ్వస్త్ర పరీక్షలు జరుపుతుండగానూ, ఆఫ్రికన్ దేశం ఒకటి ఆఫ్రికన్ గడ్డపై అణ్వస్త్ర పరీక్ష జరపడం విచారకరమని ఆ ప్రతినిధి అన్నారు.

అణ్వస్త్ర సందర్భంలో ఆఫ్రికన్ దేశాలు భాగస్వాములు కావని ఆయన ఉద్ఘాటించారు

ఫ్రాన్సుకు బెన్ బెల్లా విజ్ఞప్తి

ఏడాది క్రితంజరిగిన శాంతి సంధి నివరించాలని, తమ భూభాగంలో అణ్వస్త్ర పరీక్షలు జరపరాదని అల్జీరియా ప్రధాని బెన్ బెల్లా మొన్న ఫ్రాన్సుకు విజ్ఞప్తిచేశారు.

ఎవియన్ ఒప్పందం ప్రకారం సహారా ఎడారిలో ఫ్రాన్సు తన అణుస్థావరాలను అయిదు సంవత్సరాల వరకు వుంచుకొనవచ్చును. అయితే ఇదితమ స్వాతంత్ర్యంలో పొసగదని, అందువల్ల ఆ ఒప్పందాన్ని సవరించడానికి సంభాషణలు జరపాలని బెన్ బెల్లా తన విజ్ఞప్తిలో సూచించారు.

అక్కడ అణ్వస్త్రపరీక్ష జరిగినట్టు ఫ్రెంచి ప్రధాని సన్నిహిత వర్గంవారు ధ్రువీకరించినప్పటికి, ఫ్రాన్సు ఇంతవరకు అధికార ప్రకటన చేయలేదు.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి

సంతృప్తికరమని లోకసభలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22—రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలో ఉక్కు ఉత్పత్తి ఇప్పుడు బాగా సాగుతున్నదని నేడు లోకసభలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సంతృప్తి ప్రకటించారు.

మొదట్లో కొన్ని చిక్కులు వచ్చినప్పటికి, ఆ ఫ్యాక్టరీలోని కొలిమలు ఇప్పుడు బాగా పని చేస్తున్నవని ఆయన చెప్పారు.

వచ్చిన జర్మనీనుంచి వచ్చే ఋణ సహాయంతో రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమం కొనసాగుతుందని. ఆ ఋణ సహాయంకోసం చూస్తున్నామని ఆయన అన్నారు.

ఈ విస్తరణ కార్యక్రమంకి దరాఖాస్తు పదిహేను వందల టన్నుల ఇనుమును ఉత్పత్తి చేసే నాలుగవ కొలిమిని ఏర్పాటు చేయాలని తలపెట్టినట్టు అంతకు పూర్వం ఒక ప్రశ్నకు జవాబుగా ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ తెలిపారు.

కేరళలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పనున్న యంత్ర పరికరాల ఫ్యాక్టరీకి విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చు కొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన తెలిపారు.

"చదరంగంలో క్యూబా పావువంటిది కాదు"

తనను సంప్రతించకుండా రష్యా రాకెట్లను ఉపసంహరించుకొనడంపై కాస్ట్రో విమర్శ

పారిస్, మార్చి 22—

తమ ప్రభుత్వాన్ని సంప్రతించకుండా క్యూబానుంచి రష్యా తన రాకెట్లను ఉపసంహరించుకొనడంపట్ల ప్రధాని కాస్ట్రో నిన్న భిన్నాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

స్థానిక దినపత్రిక "లెమాండే విలేకరికి హవానాలో ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని కాస్ట్రో ఇంకా ఇలా అన్నారు:

"క్యూబాలో రాకెట్లను ఉపసంహరించుకొనడం ద్వారా కృశ్చెవ్ యుద్ధాన్ని తొలగించారు కాని శాంతిని సాధించ లేదు.

"ఆయన చెప్పినదల్లా మేము చేయాలా? ప్రభుత్వాన్ని సంప్రతించకుండా ఆయన రాకెట్లను ఉపసంహరించుకొని వుండవలసిందికాదు.

"అంతర్జాతీయ చదరంగం బల్లపై ఒక పావుగావుండాలని క్యూబా వాంఛించడంలేదు

"క్యూబా మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలకే కట్టుబడి వుంటుందని తమ మధ్య విభేదాలను పరిష్కరించు కొంటుం"దని డాక్టర్ కాస్ట్రో ఉద్ఘాటించారు.

ఈ ఇంటర్వ్యూను ఆకాశవాణి నిన్న ప్రచురించింది.

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 22 —ప్రధాని నెహ్రూ బొంబాయిలో రెండురోజులు వున్నతర్వాత నేడు తిరిగి ఇక్కడికి వచ్చారు.

బీహార్ అసెంబ్లీలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యుల వాగ్యుద్ధం

పాట్నా, మార్చి 22 — బీహార్ అసెంబ్లీలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ బడ్జెట్టు పద్దులపై నిన్న జరిగిన తుదిరోజు చర్చ సందర్భంలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యుల చురుకు వాగ్యుద్ధం జరిగింది.

ఈ చర్చ సందర్భంలో ప్రతిపక్షానికి, కాంగ్రెసుకు చెందిన కొందరు సభ్యులు చేసిన ఆరోపణలను ఖండించడానికి విద్యామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ వైద్యనాథ్ మెహతా జోక్యం కలిగించుకొన్నప్పుడు ముఖ్యమంత్రి చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో, బీహార్‌లోని బెంగాలీ ఆఫీసర్ల గురించి ప్రస్తావించినప్పుడు సభలో ఉద్రిక్తత ఏర్పడింది.

కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యులు ఒకసమయంలో తమ స్థానాలలో లేచి నిల్చొని వాగ్యుద్ధం జరిపారు. పి ఎస్. పి. సభ్యులు "కూర్చోవాలి" అని కొందరు కాంగ్రెసు సభ్యులు కేకలు పెట్టారు.

వంకాబ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆర్థిక మంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవా మార్చి 20 వ తేదీన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు, పదిమితిని 55 నుంచి 58 ఏళ్ళకు పెంచాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సూచించినట్టు తెలియజేశారు.

ధైర్యస్థైర్యాలు ప్రదర్శించిన పిల్లలకు జాతీయ అవార్డులు

శిశు సంక్షేమ మండలిచే బహుమతులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

పదహారు సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలలో సేవాతత్పరతను, సాహసోపేత దృక్పథాన్ని పెంపొందించడానికి శిశు సంక్షేమ భారతీయ మండలి రెండు జాతీయ అవార్డులను బహూకరించు పథకాన్ని అమలు పరుస్తున్నది.

భారత స్థాయిలో శిశు సంక్షేమ మండలి విర్ణయిస్తుంది. ఇందుకు ప్రత్యేక ఉపసంఘాలను నియమిస్తారు.

అవార్డులు బహూకరణకు ఒక నిర్దేశమైన ప్రమాణాన్ని పాటిస్తారు. రాష్ట్రంలో సంకేంద్ర పాలిత ప్రాంతంలోను రెండు బహుమతులను మాత్రమే యివ్వడానికి అనుమతిస్తారు.

ఈ పథకాన్ని 1957 లో ప్రారంభించి, ఢిల్లీలో రెండు బహుమతులు ప్రదానం చేశారు. 1958 లో పదకొండు, 1959 లో ఆరు, 1960 లో పది, 1961 లో ఎనిమిది, 1962 లో తొమ్మిది అవార్డులను ఇచ్చారు బహుమతులను ప్రతి సంవత్సరం నవంబరు 14 వ తేదీన బాలల దినోత్సవంనాడు ఆయా రాష్ట్ర రాజధానులలో జరుగు ఉత్సవాల సందర్భంలో మెడి పతకాలను ప్రదానం చేస్తారు.

బహుమతి పొందిన పిల్లలు సంవత్సరంలో జరుగు రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌లో విద్యార్థుల కవాతులో పాల్గొనేందుకు అవకాశం వుంటుంది. వీరు శిశు సంక్షేమ భారతీయ మండలి అతిథులుగా ఢిల్లీలో వుంటారు.

ఈ బహుమతులు పొందడానికి అర్హులయిన పిల్లలను గురించి ఈ సంవత్సరం ఆగస్టు 31 వ తేదీ లోగా తెలియపరచవలసి. సమాచారం తెలియపరచడానికి నిర్ణీత దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి గౌరవ అర్గనైజింగ్ కార్యదర్శి, 6-3-1186, బేగంపేట, హైదరాబాద్—16, విడుదామా నుంచి పొంది, తిరిగి వారికే సమాచారం అందజేయాలి.

"నిరక్షరాస్యులకు విద్యాదానం చేయండి"

తీరిక వేళలలో ఇది ఉపాధ్యాయుల కర్తవ్యమని కేంద్ర మంత్రి శ్రీమాలి ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 22—

ఉపాధ్యాయులు, విద్యావంతులైనవారు విద్యాగంధం లేనివారికి విద్యాదానం చేయాలని కేంద్రమంత్రి డాక్టర్ శ్రీ మాలి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల విద్యా మంత్రులు కూడా ఈ మేరకు ఉపాధ్యాయులకు, విద్యావంతులైన వారికి విజ్ఞప్తి చేయాలని ఆయన కోరారు.

14-40 సంవత్సరాల మధ్య వయస్సులో గల వారిలో 20 కోట్ల మంది నిరక్షరాస్యులని, కేవలం ఆర్థిక వనరులపై ఆధారపడే ఈ సమస్యను మనం పరిష్కరించవలచుకుంటే, ఈ శతాబ్దంలో పరిష్కరించ జాలమని. ఇండియాలో నిరక్షరాస్యత పెద్ద యెత్తున వుండిపోగలదని ఆయన హెచ్చరించారు.

అందువల్ల, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తమ తీరిక వేళలలో విద్యాదానంచేసి, నిరక్షరాస్యులను విద్యావంతులను చేయాలని ఆయన ఉద్బోధించారు.

వచ్చే వేసంగి సెలవులలో ఉపాధ్యాయులు అక్షరాస్య తరగతులను ఏర్పాటు చేయవచ్చునని, ఇందుకు పాఠశాలలో లభ్యమయ్యే సౌకర్యాలను వారు వినియోగించుకొనవచ్చునని ఆయన తెలిపారు.

ఈ కార్యమంలో మంత్రులు కానట్టి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వోద్యోగులు, స్థానిక సంస్థల సభ్యులు తోడ్పడవచ్చునని ఆయన చెప్పారు.

ఆత్యయిక పరిస్థితిలో ఆలిండియా రేడియో పాత్ర

లోకసభలో బడ్జెట్టు డిమాండుపై చర్చ సందర్భంలో పలువురు సభ్యుల ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 22 —

ఆత్యయిక పరిస్థితిలో ఆలిండియా రేడియో చేసిన సేవను నిన్న లోకసభలో ఇంచుమించు సభ్యులందరు ప్రశంసించారు.

సమాచార, ప్రసార శాఖ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు ఆ శాఖకు చెందిన ఇతర విభాగాలను మాత్రం విమర్శించారు.

ఆలిండియా రేడియోకు మరింత శక్తిమంతమైన ట్రాన్సిమిటర్లు వుండాలని, దేశంలోని వివిధ ప్రాంతాలలోగల శ్రోతలు మాత్రమేగాక, ప్రపంచంలోని ఇతర దేశాలలోగల శ్రోతలు కూడా వినడానికి వీలుగా ఇది అవసరమని సభ్యులు సూచించారు.

ఈ ఆత్యయిక పరిస్థితిలో ఇండియా వాదాన్ని గురించి ఆలిండియా రేడియో సరిగా ప్రచారం చేయలేకపోయిందని శ్రీ ప్రభాత్ కార్ (కమ్యూనిస్టు) తీవ్రంగా విమర్శించారు

చైనా ప్రచారాన్ని ఎదుర్కొనడంలో ఆలిండియా రేడియోతో విదేశాంగ శాఖ సహకరించలేదని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ హేమదాసాని విమర్శించారు.

సమాచార, ప్రచురణ విభాగం పాత్రను కొందరు విమర్శించారు.

"నైన్ ఆవర్స్‌టు రామా" అనే ఇంగ్లీషు చిత్రంలో కొన్ని భాగాలను ఇండియాలో తీయడానికి అంగీకరించినందుకు కొందరు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

వార్తా పత్రికా ప్రపంచంలో గుత్తాధిపత్యం అధికమౌతున్నందుకు శ్రీయుతులు ప్రభాత్‌కార్, అన్సార్ హర్వానీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం దీనిని అరికట్టాలని వారు అర్థించారు.

శ్రీ యువరాజ్ దత్తాసింగ్ (జనసంఘం-యు పి) మాట్లాడుతూ ఆలిండియా రేడియో ఆఫ్రికాకు చేసే ప్రసారాలు శక్తిమంతమైన ట్రాన్సిమిటర్ల ద్వారా జరగాలని సూచించారు.

శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్(కాంగ్రెస్-బీహార్) ప్రసంగిస్తూ ఆలిండియా రేడియో ఆదర్శాన్ని ఆ శాఖలోని ఇతర విభాగాలు కూడా అనుసరించాలని సూచించారు.

శ్రీ కార్నిసింగ్ (ఇండియా - రాజస్థాన్) ఆలిండియా రేడియో పాత్రను ప్రశంసించారు.

శ్రీ ధర్మలింగం (డి. ఎం. కె మద్రాసు) ఉపన్యసిస్తూ చిన్న వార్తా పత్రికలను ప్రోత్సహించాలని కోరారు.

శ్రీ గురదయాల్ సింగ్ ముసాఫిర్ (కాంగ్రెస్-పంజాబ్) మాట్లాడుతూ చైనా ప్రచారాన్ని ఎదుర్కొనడానికి ఆలిండియా రేడియోకు శక్తిమంతమైన ట్రాన్సిమిటర్లు అవసరమని చెప్పారు.

శ్రీ బి. పి. మౌర్య (రిపబ్లికన్-యు పి) మాట్లాడుతూ చౌక రేడియో సెట్టును ఉత్పత్తి చేయడానికి ఈ శాఖ యత్నించాలన్నారు.

శ్రీ శక్తిదర్శన్ (కాంగ్రెస్ - యు పి) ప్రసంగిస్తూ లడఖ్ వాసుల అవసరాలు తీర్చడానికి లేహ్‌లో ఒక రేడియో స్టేషన్ నెలకొల్పాలని సూచించారు.

ప్రెస్ కౌన్సిల్‌ను త్వరగా నెలకొల్పాలని ఆయన ప్రభుత్వాన్ని అర్థించారు.

శ్రీమతి కమలా చౌదురి ప్రసంగిస్తూ "వివిధ భారతి" కార్యక్రమంలో ఫిలిం రికార్డులు ఎక్కువగా వుండాలని సూచించారు

శ్రీ ఇంద్రిమల్‌హోత్రా (కాంగ్రెస్-గుజరాత్) ఉపన్యసిస్తూ తలనొప్పి తైలాల ప్రదర్శన ముగియగానే జాతీయ గీతాలాపన జరగాలన్న సూచనను సమర్థించారు.

ఉజ్బెకిస్తాన్‌లో బౌద్ధారామాలు

న్యూఢిల్లీ, మార్చి 22— రష్యాలోని ఉజ్బెకిస్తాన్‌లో అనేకానేక బౌద్ధారామాలు వున్నట్టు రష్యన్ పురావస్తు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఈ విషయాన్ని ప్రముఖ రష్యన్ రచయిత ప్రొఫెసర్ ఏ ఎం. దియాకోవ్ వెల్లడించారు.

ఈ విషయంపై త్వరలో ఒక గ్రంథాన్ని వెలువరించడానికి కూడా సోవియెట్ శాస్త్రవేత్త కృషి చేస్తున్నారు.

[1 వ పేజీ తరువాయి]

పోరాడడానికి లాటిన్ అమెరికాలో ఎక్కువ దేశాలు సంసిద్ధంగా వున్నవని ఆయన అన్నారు.

క్యూబానుంచి రష్యా మూడు వేల మంది సైనికులను ఉపసంహరించుకొన్నట్టు అమెరికా అంతనావేసిందని ఆయన నిన్న ఒక పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

రష్యా ఇంకా కొంతమందిని ఉపసంహరించుకొనగలదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

మార్చి నెల మధ్యభాగానికి అక్కడ వున్న 17 వేల మంది సైనికులలో కొన్ని వేలమందిని ఉపసంహరించు కొనగలమని ఫిబ్రవరిలో రష్యా హామీ ఇచ్చిందని ఆయన అన్నారు.

దక్షిణ కొరియా సంక్షోభం

దక్షిణ కొరియాలో తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుపై జరుగుతున్న చర్చలపై అక్కడ ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని అమెరికా జాగరూకతతో పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

బెర్లిన్ సమస్యపై చర్చలకు రష్యా సుముఖత

బెర్లిన్ సమస్యపై అమెరికా ద్వైపాక్షిక సంభాషణలు పునఃప్రారంభించడానికి రష్యా తన అంగీకారాన్ని తెలియజేస్తూ తమకు మాస్కో జవాబుపంపినట్టువాషింగ్టన్ తెలియజేసిందని బ్రిటిష్ దౌత్యకార్యాలయ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

వాషింగ్టన్‌లో అమెరికాతో చర్చలు జరపడానికి తన సంసిద్ధతను రష్యా తెలియజేసింది.

గత అక్టోబర్‌లో క్యూబన్ సంక్షోభం సందర్భంలో ఈ ద్వైపాక్షిక సంభాషణలు ఆగిపోయినవి.

అమెరికా ప్రభుత్వంపై హవానా ఆరోపణ

గత ఆదివారంనాడు రష్యన్ వాణిజ్య నౌకపై "సముద్రపు దొంగనౌకల" దాడికి అమెరికాదే బాధ్యత అని హవానా రేడియో నిన్న ఆరోపించింది.

క్యూ గవర్నర్ సర్ మాల్కొల్మ్ మెక్‌డొనాల్డ్ ఈనెల 19 వ తేదీన అదనంలో వేటకు వెళ్ళి నప్పుడు మదపుటేనుగు దాడినుంచి తప్పించుకొనడానికి ఒక చెట్టు ఎక్కినట్టు నైరోబీ వార్త.

రేపల్లెలో నీరా ఫ్యాక్టరీ

నిర్మాణానికి 150 వేలు మంజూరుచేసినట్టు అసెంబ్లీలో పరిశ్రమల మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

గుంటూరు జిల్లా రేపల్లెలో నీరా ఫ్యాక్టరీని స్థాపించడానికి 1,50,000 రూపాయల సొమ్మును మంజూరు చేసినట్టు పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ ఇ. సుబ్బారావు, శ్రీ కె సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ, ఈ ఫ్యాక్టరీలో నీరా నుంచి పంచదార ఉత్పత్తి అవుతుందని చెప్పారు.

గిరిజన కాలనైజేషన్ స్కీము

శ్రీ పి. గనయ్య అడిగిన ప్రశ్నకు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు సమాధానమిస్తూ శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు నియోజక వర్గంలోని భూములలో గిరిజన కాలనైజేషన్ స్కీముకు సంబంధించిన కార్యక్రమాలను నిలిపివేశారని, ఈ కాలనీ ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వానికి భూమి నివ్వగలనని వాగ్దానం చేసిన ఒక వ్యక్తి తన నిర్ణయాన్ని మార్చుకొనడమే అందుకు కారణమని తెలిపారు.

కాంగోలోని భారతీయ సైనికులు

బొంబాయి, మార్చి 22— కాంగోలో సమితి ఆధ్వర్యాన పనిచేసిన భారతీయ సైనిక దళానికి చెందిన రెండువేల మంది సైనికులు, ఉద్యోగులు వచ్చే సోమవారం నాటికి స్వదేశం చేరతారు

వారికి బల్లార్డ్ పైర్‌వద్ద సోమవారం నాడు స్వాగత మిస్తారు ఈ ఉత్సవంలో రక్షణ మంత్రి శ్రీ వై. బి చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం ఎస్. కన్నడివార్, దక్షిణ మండలం తాత్కాలిక సైనికాధికారి మేజర్ జనరల్ చాంద్ ఎన్. దాస్ పాల్గొంటారు.

కృష్ణాయపాలెం పంచాయతీ రద్దు

తిరిగి మే 4 వ తేదీలోగా ఏర్పాటుకు ఉత్తరువు

హైదరాబాద్, మార్చి 22—పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకాలోని కృష్ణాయపాలెం పంచాయతీని రద్దు చేశారు. దీనికి తిరిగి మే నెల నాలుగవ తేదీలోగా ఏర్పాటు చేస్తారు.

హైదరాబాద్ జిల్లా మేడ్చల్ తాలూకాలోని అల్లాబాద్ పంచాయతీని రద్దు చేశారు. దీనికి వచ్చే సంవత్సరం మార్చి 15 వ తేదీలోగా పునర్నిర్మించాలని ఉత్తరువు పంపారు.

హైదరాబాద్ పశ్చిమ తాలూకాలోని పటేనగర్ పంచాయతీని రద్దు చేశారు. దీన్ని వచ్చే సంవత్సరం మార్చి 15 వ తేదీలోగా పునర్నిర్మించాలని ఉత్తరువు చేశారు.

గుంటూరు జిల్లాలోని రెడ్డిపాలెం పంచాయతీని వచ్చే మే నెల 25 తేదీనాటికి ఏర్పాటు చేస్తారు.

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలోని చాట్రగడ్డ పంచాయతీ అధ్యక్షపదవి నుంచి శ్రీ కేశన రామకోటయ్యను తొలగించారు. ఈ మేరకు నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి జారీచేసిన ఉత్తరువును గవర్నరు ప్రకటించారు.

నిర్బంధ పొదుపుస్కీము

సన్నకారు రైతులకు వర్తింపజేయరాదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో సూచన

న్యూఢిల్లీ, మార్చి 22—

నిర్బంధ పొదుపు పథకాన్ని సన్నకారు రైతులకు వర్తింపజేయరాదని, కిరసనాయిలుపై సుంకం తగ్గించాలని నిన్న జరిగిన పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో సభ్యులు కోరారు.

ఆదాయం పన్నుపై సర్‌ఛార్జి విషయం పునరాలోచించాలని కూడా వీరు కోరారు.

సమావేశానికి పార్టీ ఉపనాయకుడు డాక్టర్ హరే కృష్ణ మెహతాబ్ అధ్యక్షత వహించారు. ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సమావేశానికి హాజరైనారు.

ఆరోగ్యశాఖ మాజీ మంత్రి శ్రీ కర్మార్కర్ ప్రసంగిస్తూ బడ్జెట్టు ప్రతిపాదనలను సమర్థించారు. ఆత్యయిక స్థితిలో బడ్జెట్టుపై విమర్శలు తగవని ఆయన అన్నారు.

యుద్ధ సమయంలో బ్రిటిష్ పార్లమెంటు చర్చ లేకుండానే బడ్జెట్టును ఆమోదించేదని ఆయన జ్ఞాపకం చేశారు.

చైనీయుల దురాక్రమణను ఎదుర్కొనడానికి ప్రజలు త్యాగాన్ని వినియోగించాలని, బహిరంగ చర్చలు శత్రువుకే ఉపయోగ పడగలవని ఆయన చెప్పారు.

శ్రీ రామేశ్వర్ ఠాకూర్ మాట్లాడుతూ ఆ అదాయం పన్నుపై సర్‌ఛార్జీ సహేతుకమైన స్థాయిలో వుండాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శ్రీ కమలనయన బజాజ్ ప్రసంగిస్తూ పన్నులు ఆందోళన పడవలసిన పనిలేదని, శ్రీ దేశాయ్ హయాంలో వారికి ఎలాంటి యిబ్బంది కలుగదని హామీనిచ్చారు.

రక్షణ, అభివృద్ధి కార్యక్రమాల మధ్య ఇతోధికమైన సమన్వయం అవసరమని మరొక సభ్యుడు చెప్పారు.

కిరసనాయిలుపై పన్ను తగ్గించాలని చాలా మంది సభ్యులు సూచించారని తెలుస్తున్నది గ్రామ ప్రాంతాలలోని ప్రజలవాడే నాసిరకం కిరసనాయిలుపై పన్ను వేయరాదని శ్రీ శాంతియా సూచించారు.

పది రూపాయలలోపు భూమిశిస్తు చెల్ల

దేశ రక్షణలో నౌకా దళం ప్రముఖపాత్ర

దానిపట్ల యువజనులు విశేషంగా ఆసక్తి ప్రదర్శించాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

బొంబాయి మార్చి 22—

భారత దేశానికి మూడువైపులా సముద్రం వున్నందున, నౌకా దళం అభివృద్ధిపట్ల మనం శ్రద్ధాంతుడను ప్రదర్శించాలని ప్రధాని నెహ్రూ మొన్న నిక్కడ ఉద్బోధించారు.

ఇక్కడ బాలబాలికలకు నౌకాదళ శిక్షణ గరపబడుతుంది

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ పూర్వం భారతీయులు ఆగ్నేయాసియా దేశాలతో నౌకా వాణిజ్యం బాగా చేసేవారని, ముఖ్యంగా మలయా, ఇండొనీసియాలతో బాగా వ్యాపారం జరిగేదని అన్నారు.

17, 18 శతాబ్దాలలో ఇంగ్లీషు వారు, పోర్చుగీసువారు మన దేశానికి రావడంలో మన వ్యాపారం బొత్తిగా తగ్గిపోయిందని ఆయన చెప్పారు.

ఆధునిక కాలంలో వైమానిక దళానికి ప్రముఖమైన పాత్ర వున్నప్పటికీ, మూడు వైపులసముద్రంచేవరివేష్టింపబడిన ఇండియా వంటిదేశం సముద్రంతో సంబంధాన్ని వదలకొనరాదని ఆయన చెప్పారు.

మన నౌకా దళాన్ని విశేషంగా అభివృద్ధి చేసుకొనవలసి వున్నదని, ముఖ్యంగా యువకులలో బాల్యంనుంచికూడా సముద్రమన్నా, సముద్ర జీవితమన్నా ఉత్సాహం కలిగించాలని ఆయన చెప్పారు.

చైనా దురాక్రమణ ఫలితంగా మన దృష్టి ఉత్తర సరిహద్దుపైనే లగ్నమైనప్పటికీ, దేశంలో బలీయమైన నౌకాదళాన్ని నిర్మించవలసి వున్నదని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పారు.

రాజేన్‌బాబు అస్థికలు

మూసీ నదిలో 24 న నిమజ్జనకు ఏర్పాట్లు

పాట్నా, మార్చి 22—వ్యర్థీయ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అస్థికలను తీసుకొని ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ వి. వి. చారి మొన్న ఇక్కడనుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు, ఈ అస్థికలను 24 వ తేదీ వుదయం మూసీ నదిలో నిమజ్జనం చేస్తారు

శ్రీ చారి 24వ తేదీ ఉదయానికి హైదరాబాద్ చేరతారు, మొన్నమధ్యాహ్నం శ్రీ చారి హౌరా నుంచి మద్రాసు మెయిల్‌లో హైదరాబాద్‌కు బయలుదేరతారు విజయవాడ, వాల్తేరు, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, వరంగల్లులలో వ్రజలు రాజేన్‌బాబు అస్థికలకు శ్రద్ధాంజలి ఘటించడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. హైదరాబాద్‌లో ఈ అస్థికలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అందుకుంటారు. తరువాత పూరేగింపుగా గొని పోయి మూసీ నదిలో నిమజ్జనం చేస్తారు.

చెరుకు ఉత్పత్తిదారుల మహాసభ

నిజామాబాద్‌లో జరపడానికి ప్రదేశ్ కార్యవర్గం నిర్ణయం

హైదరాబాద్, మార్చి 22 — ఆంధ్ర ప్రదేశ్ షుగర్ కేన్ గ్రోయర్స్ కార్యవర్గం సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. శ్రీ రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీయుతులు కృష్ణంరాజు బహదూర్, కాకాని వెంకటరత్నం, రంగోపాలరెడ్డి, లకలాపు లక్ష్మణదాసు, రావు భాస్వన్న, కృష్ణమూర్తి నాయుడు, నాగనాదరావు, శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

చెరుకు ఉత్పత్తిదారుల కాంగ్రెసు మహాసభను నిజామాబాద్‌లో జరపడానికి నిర్ణయించి. వ్యయసాయ, పరిశ్రమల శాఖల మంత్రులను ఆహ్వానించడానికి, కానలను ఏర్పాటు చేయడానికి శ్రీయుతులు రంగారెడ్డి, రంగోపాల రెడ్డిగారలకు అధికారమిస్తూ తీర్మానించారు

వచ్చే కార్యవర్గ సమావేశాన్ని తునిలో మే రెండవ తేదీన జరపడానికి తీర్మానించారు

చెరుకు రైతులకు చెల్లింపవలసిన పైకాన్ని వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయించాలని, హిందసారీ పంటపై విధిస్తున్న 3¼ రెట్ల శిస్తును 1½ రెట్లకు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సంఘం పట్ల శ్రద్ధ చేర్పించడానికి శ్రీకాకుళం జిల్లాకు శ్రీ లక్ష్మణదాసును, తూర్పు గోదావరిజిల్లాకు శ్రీయుతులు కృష్ణంరాజు బహదూర్, వి. వి. సూర్యనారాయణరాజు, రావుభాస్వన్న, మహమ్మద్ యిస్మాయిల్, సత్యనారాయణరావులను, నిజామాబాద్‌కు శ్రీ రంగోపాలరెడ్డిని అగ్నైజర్లుగా నియమించారు.

ద్వారకాపురం హత్య కేసు తీర్పు

ఆరుగురు ముద్దాయిలకు యావజ్జీవ శిక్ష

గుంటూరు, మార్చి 22—గత నవంబరు నెల రెండవ తేదీ పట్టపగలు పల్నాడు తాలూకా ద్వారకాపురంలో హత్యచేయబడిన తన్నీరు మస్తాన్‌రావు (అలుగురాజుపల్లి) గారెం వెంకయ్య (ద్వారకాపురం) గారల కేసు సందర్భంలో, ముద్దాయిలుగా పేర్కొనబడిన ఏడుగురిలోను, ఆరుగురుకి యావజ్జీవ కారాగారవాసశిక్ష, యితర శిక్షలు మేకకాలమందు అనుభవించేలాగున విధించి. ఒకరిని విడుదల చేస్తూ, ఈనెల 18వ తేదీన గుంటూరు అడిషనల్‌జిల్లా సెషన్స్‌జడ్జి మహమ్మద్ బద్రుద్దీన్‌సిద్దికీ తీర్పుచెప్పారు.

శిక్షితులపేర్లు: అన్నపురెడ్డి వెన వంజీవరెడ్డి అనే బోడెయ్య, అన్నపురెడ్డి వట్టిరెడ్డి, అన్నపురెడ్డి చిననంజీవరెడ్డి, అన్నపురెడ్డి మల్లారెడ్డి, పులగం కోటిరెడ్డి, పులగం రామిరెడ్డి.

విడుదల చేయబడిన ముద్దాయిపేరు గట్ల చిన్నపురెడ్డి.

ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. వెంకటరత్నం చౌదరి, ముద్దాయిల తరపున శ్రీ యుతులు వడ్లమూడి గోపాలకృష్ణమూర్తి, జింకానుబ్బారావు, కె కోటిరెడ్డి, ఐ. కోటిరెడ్డిగారలు వాదించారు.

శాసన సభలో...

మంచినీళ్లు త్రాగడానికి బీహార్ స్పీకర్ నిరాకృతి

పాట్నా, మార్చి 21 — బీహార్ అసెంబ్లీలో ఒక సభ్యుడు మంచినీళ్ళు త్రాగడానికి అనుమతి నివ్వకానికి మొన్న స్పీకర్ నిరాకరించారు.

సభ్యుని పేరు శ్రీ వింధ్యేశ్వరి మండల్. ఆయన కాంగ్రెసు పార్టీ సభ్యుడు.

జనరల్ అడ్మినిస్ట్రేషన్ బడ్జెట్టు పద్దుపై మాట్లాడుతూ వుండగా ఆయన మంచినీళ్ళు అడిగారు. ఒక జవాన్ వెంటనే ఒక గ్లాసుడు మంచినీళ్ళు తెచ్చి ఆయనకు ఇచ్చాడు.

స్పీకర్ శ్రీ ఎల్. ఎన్. సుధాంశు అది చూచి సభలో మంచినీళ్ళు త్రాగడానికి అనుమతి లేదన్నారు ఆ సదస్యుడు సభ వెలుపలికి వెళ్ళి మంచినీళ్ళు త్రాగి రమ్మన్నారు.

సభ్యులందరు గొల్లున నవ్వుతూ వుండగా సభలో మంచినీళ్ళు త్రాగడానికి అనుమతి నిస్తే రేపు సభలోకి టీకప్పులు కూడా వస్తాయన్నారు.

ఆ సభ్యుడు రెండు సార్లు బయటకు వెళ్ళి మంచినీళ్ళు త్రాగివచ్చారు

కాకినాడ రైల్వే గుమాస్తాపై కేసు

చార్జీల డబ్బు దుర్వ్యయం చేశాడని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నికిందరాబాద్, మార్చి 22—కాకినాడ రైల్వే స్టేషన్ మాజీ కాషియర్ బి. జగన్నాథరావు ఛార్జీల క్రింద వసూలు చేసిన 215 రూపాయల దుర్వ్యయం చేశాడని నికిందరాబాద్ స్పెషల్ జడ్జి శ్రీ ఎం. బి. ఎ. మూర్తి మొన్న ఆరోపణ చేశారు.

ముద్దాయి తాను నేరం చేయలేదని వాదించాడు. కేసు జూన్ 19వ తేదీకి వాయిదా పడింది.

పెద్ద నగరాలలో మురికిపేటల నిర్మూలన

సమగ్ర పథకం రూపొందించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, మార్చి 22—

పెద్ద నగరాలలో మురికిపేటల నిర్మూలన సమస్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, దానికై సమగ్ర పథకాన్ని రూపొందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగిందని కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఎస్. నాస్కార్ నిన్న లోకసభలో తెలియజేశారు.

శ్రీ పి. ఆర్. తక్రపర్తి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా తెలియజేశారు.

మురికిపేటల నిర్మూలన కార్యక్రమం ప్రారంభమైన 1956 సంవత్సరం మే నెల నుంచి 1963 సంవత్సరం మార్చినెల వరకు కేంద్రం ఋణాల రూపంలోను, సబ్సిడీల రూపంలోను 955 లక్షల రూపాయల మొత్తాన్ని రాష్ట్రాలకు సహాయంగా అందజేసిందని ఆయన తెలియజేశారు.

మురికి పేటల నిర్మూలన అనంతరం దానిని గురించి ప్రభుత్వం ఏ విధంగా తనిఖీ చేయాలని తలపెట్టిందని ప్రశ్నించగా, వర్క్సు మంత్రి శ్రీ ఎం. సి. అన్నా దీనికి సమాధానం చెబుతూ, దీనికై మురికి పేటల నిర్మూలన చట్టం సవరించబడ నున్నదని తెలిపారు.

గ్రామీణ నీటి సరఫరా పథకాలు

ప్రసంత శిక్షణ సంక్షేమ సంస్థ సహాయంతో బీహార్, గుజరాత్, మద్రాసు, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరాకై ప్రయోగాత్మక పథకాలు ప్రారంభించబడనున్నవని ఆరోగ్య శాఖ ఉపమంత్రి డాక్టర్ డి ఎస్. రాజు నిన్న లోకసభలో తెలియజేశారు.

ఆయారాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి తయారు చేస్తున్న ఈ పథకాల వివరాలు త్వరలో పూర్తికావచ్చునని శ్రీ సుబోధరాహం సదాశివ ఆయన తెలియజేశారు.

మతితీలా ప్రాజెక్టు

ఉత్తర ప్రదేశ్‌లోని మతితీలా ప్రాజెక్టు ప్రథమ దశ పూర్తి అయిందని, రెండవ దశ నిర్మాణం సాగుతున్నదని నీటి పారుదల శాఖా మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎస్. అహమ్మద్ మెహదీ నేడు శ్రీ ఎం ఎస్. ద్వివేదికి తెలియజేశారు.

మతితీజల విద్యుదుత్పత్తి కథకంతోపాటు ఈ ప్రాజెక్టుకు మొత్తం 20 22 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని, పవర్ హౌస్ నిర్మాణ ఇంకా పూర్తి కాలేదని ఆయన చెప్పారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మార్చి 22—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 102 ఫారెన్ హైట్ డిగ్రీలు ఉన్నది.

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం

కొత్త ట్రాన్స్‌మిటర్ ప్రసారాల వివరాలు

హైదరాబాద్, మార్చి22- హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో కొత్తగా ఈ నెల 24వ తేదీనుంచి ప్రసారం ప్రారంభిస్తున్న మీడియం ట్రాన్స్‌మిటర్ (హైదరాబాద్) ప్రతిరోజు ఉదయం 7-10 గంటల నుంచి 9-30 గంటల వరకు పనిచేస్తుంది.

వర్షపునాల నాడు, ఆదివారాల నాడు మాత్రం ఉదయం 10-15 గంటలనుంచి 12 గంటలవరకు ఈ ట్రాన్స్‌మిటర్ నుంచి ప్రసారాలు వుంటాయి. మధ్యాహ్నం ప్రసారాలు 2 00 గంటల నుంచి 3-30 గంటల వరకు ప్రసారాలు కొనసాగుతాయి.

ఈ ట్రాన్స్‌మిటర్ నుంచి నాదుగవ ప్రసారం (కర్ణాటక సంగీతం) సాయంత్రం 4-00 గంటలనుంచి 6-15 గంటల వరకు వుంటుంది. సాయంసంధ్య సమయపు ప్రసారం 6-30 గంటల నుంచి 9-15 గంటల వరకు వుంటుంది అయితే, శనివారం నాడు మాత్రం రాత్రి 9-45 గంటల నుంచి పదకొండు గంటలవరకు ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమవుతాయి.



నాగార్జున సాగర్‌వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆరు బయట జెయిలులో నిర్మిస్తున్న బాబి దృశ్యం

రాయలసీమలో ఆరుబయలు జైలు

[1 వ పేజీ తరువాయి]

అయిన పునరుద్ధరణ పద్ధతి. ఇందులో నిర్బంధం ఏదీ వుండదు. ఈ పద్ధతిని అమలుపరచడానికి రాష్ట్ర మంతటా విస్తారంగా ప్రొబేషన్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

జైళ్ళు

ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈ క్రింద తెలిపిన విధంగా 170 జైళ్ళు వున్నాయి.

	సంఖ్య.	ఖైదీల సంఖ్య.
సెంట్రల్ జైళ్ళు	4	3,345
జిల్లా జైళ్ళు	6	1,081
స్త్రీల కోసం ఉద్దేశించిన రాజమండ్రిలోని రాష్ట్ర జైలు	1	200
సబ్ జైళ్ళు	158	3,469
నెల్లూరులోని స్పెషల్ సబ్ జైలు	1	145
	170	8 240

విశాఖపట్నం, రాజమండ్రి, వరంగల్లు, హైదరాబాద్‌లలో సెంట్రల్ జైళ్లు ఉన్నాయి జిల్లా జైళ్లు నికిందరాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్, సంగారెడ్డిలలో ఉన్నాయి. స్త్రీల కోసం ఉద్దేశించిన రాష్ట్ర జైలు రాజమండ్రిలో ఉన్నది. బోర్స్టల్ స్కూల్ విశాఖపట్నంలో వుంది కొద్ది కాలం శిక్ష విధించబడ్డ ఖైదీల కోసం వుద్దేశించిన సబ్ జైళ్లు, జూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ లేక మున్సిఫ్ మేజిస్ట్రేటు కార్యాలయాలు వున్న తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నాయి. 158 సబ్ జైళ్లలోను ఈ క్రింది సబ్ జైళ్ళు జిల్లాలలో కొన్ని ముఖ్య స్థలాలలో వున్నాయి. రాష్ట్రంలోని ఇతర సబ్ జైళ్ళలో కంటె మామూలుగా ఎక్కువ మందిని వుంచుతూవున్న ఈ క్రింది సబ్ జైళ్ళు సెకండ్‌గ్రేడ్ సబ్ జైళ్ళుగా వర్గీకరించడంజరిగింది. అవేవంటే..

1. సబ్ జైలు, విజయవాడ.
2. సబ్ జైలు, చిత్తూరు.
3. సబ్ జైలు, కడప.
4. సబ్ జైలు, గుంటూరు,

నిర్వహణ

సెంట్రల్ జైళ్ళలో పూర్తికాలం పనిచేసే వైద్యాధికారి వుంటారు. నికిందరాబాద్‌లో వున్న జిల్లా జైలు ఇతర జైళ్ళకంటె చాలా పెద్దది; ఇందులో తెలంగాణా ప్రాంతంలో ఉరిశిక్ష విధించబడిన ఖైదీలను వుంచడానికి తగు ఏర్పాట్లు వున్నాయి. ఇందులో పూర్తికాలం పని చేసే సూపరింటెండెంట్, వైద్యాధికారి వున్నారు. మిగతా ఐదు జిల్లాల జైళ్ళలోను జిల్లా సివిల్ సర్జన్లు పదవిరీత్యా సూపరింటెండెంట్‌గా పర్యవేక్షణ జరుపుతారు.

స్త్రీల కోసం ఉద్దేశించిన రాజమండ్రిలోని స్టేట్ జైలు అక్కడి సెంట్రల్ జైల్ సూపరింటెండెంటి పర్యవేక్షణ క్రింది వుంది. ఈ పనిలో వీరికి మేట్రన్ ఒకరు సహాయపడుతారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ జెయిలులో స్త్రీ ఖైదీల కోసం ప్రత్యేక విభాగంకూడా వుంది. ఇది ఆ జైలు సూపరింటెండెంటు పర్యవేక్షణ క్రింద వుంది. ఈ పనిలో వీరికి మేట్రన్ ఒకరు సహాయపడతారు.

ఆంధ్ర ప్రాంతంలో వున్న సబ్ జైళ్ళు జూడిషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేట్ పర్యవేక్షణ క్రిందను, తెలంగాణాలో వున్న సబ్ జైళ్లు మున్సిఫ్ మేజిస్ట్రేటుల పర్యవేక్షణ క్రిందమ వున్నాయి. ఇవి అన్ని జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిపాలక పర్యవేక్షణ క్రింద వున్నాయి.

ఖైదీని చేర్చుకోవడంతో జైలు కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రధానంగా ఆ ఖైదీ గత చరిత్ర, ప్రస్తుత అభిరుచిపైన ఈ కార్యక్రమం ఆధారపడి వుంటుంది ఈ రెండు అంశాలను దృష్టిలో వుంచుకొని జైలులో వున్న ఖైదీని తగువిధంగా పర్యవేక్షణ జరుగుతుంది. జైళ్ళలో ఖైదీలకు ఈ క్రింది ముఖ్య సౌకర్యాలు సమకూర్చబడుతున్నాయి:

అన్ని సెంట్రల్ జైళ్ళలోను, జిల్లా జైళ్ళలోను ఖైదీలకు బడులు చెప్పడానికి ఎలిమెంటరీ పాఠశాలలు వున్నాయి. బయట వయోజన పాఠశాలలలో చెప్పే పాఠ్య విషయాలే ఈ పాఠశాలలలో కూడా బోధించబడుతున్నాయి ఇంతే కాక, ఖైదీలు తమ తీరిక సమయాలలో ప్రయివేటుగా చదువుకొని బయట జరిగే ఉన్నత పరీక్షలకు కూర్చొనడానికి కూడా వీలు కల్పించబడుతున్నది. దీనికోసం వారిని పెరోల్ మీద విడిచిపెట్టడం జరుగుతుంది.

ఖైదీలు విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోడానికి వీలుగా రాష్ట్రంలోని సెంట్రల్ జైళ్ళన్నింటిలోను గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రభుత్వ నిర్ణయానుసారం జైళ్ళలో ఖైదీలకు వార్తా పత్రికలు అందజేయబడుతున్నాయి.

వృత్తి విద్యా శిక్షణ

ఖైదీలకు వారివారి అభిరుచులను బట్టి వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వబడుతున్నది శిక్షణ పూర్తి చేసుకున్న మీదట వారిని లాభదాయకమైన, ఉపయోగకరమైన పరిశ్రమలలో నియమించడం జరుగుతున్నది. అలా నియమించేటప్పుడు వారి పునరావాస అవసరాలు దృష్టిలో వుంచుకోబడతాయి ఈ రాష్ట్రంలోని సెంట్రల్ జైళ్ళలో ప్రస్తుతం ఈ క్రింది పరిశ్రమలు నడపబడుతున్నాయి:

నేతపని, వడ్రంగం, దర్జీపని, కమ్మరం, పాకవరు తయారీ, నార చాపల తయారీ, ఏనైల్ తయారీ, వాషింగ్, క్లీనింగ్, పాదరక్షల తయారీ, పేము పరిశ్రమ, గొంగళ్ళ నేత, అద్దకం, బైండింగు, ఉన్ని దుప్పట్ల నేత, నవారు నేత.

ఎడుదల అయిన తరువాత గౌరవమైన జీవనోపాధిని సంపాదించుకోవడానికి ఖైదీలకు వీలు కల్పించే ఏమిత్తు ఈ పరిశ్రమలు ప్రతిఫల దాయకమైన పనిలో శిక్షణ సౌకర్యాలు సమకూరుస్తున్నాయి. ఖైదీలకు అన్ని పరిశ్రమలలోనూ పరిహార్వ్యాదానికి జైళ్ళలో బోధకులను నియమించడం జరిగింది.

సాధ్యమైనంత మేరకు దీర్ఘకాలం శిక్ష అనుభవించె ఖైదీలను జైలు పరిశ్రమలలో నియమించడం. కొద్ది కాలం శిక్ష అనుభవించే ఖైదీలను జైలుకు సంబంధించిన ఇతర పనులలో నియమించడం జరుగుతుంది. ఈ పరిశ్రమలలో సాలీనా సుమారు రూ. 5,35,000 ల విలువగల వస్తువులు ఉత్పత్తి అవుతున్నాయి. ఖైదీలను వివిధ పరిశ్రమలలో నియమించేటప్పుడు వారి అభిరుచిని దృష్టిలో వుంచుకోవడంకూడా జరుగుతున్నది.

మాఫీ పద్ధతి, సలహాబోర్డులు

కుటుంబంలోగాని దగ్గర బంధువులలో ఎవరైనా తీవ్రంగా జబ్బు పడ్డప్పుడు, మరణించి నప్పుడు లేదా ఎవరికైనా వివాహం జరిగేటప్పుడు, లేదా మరేదైనా ఇతర సంతోషమైన కారణ మున్నప్పుడు ఖైదీలు హాజరు కావడానికి వీలుగా రాష్ట్రంలోని అన్ని జెయిళ్ళలోను పెరోల్ పద్ధతి అమలులో వుంది. పెరోల్ పద్ధతి అంటె శిక్ష పూర్తి కొద్ది కాలం పాటు ఖైదీలను విడుదల చేయడం అన్నమాట.

మూడవ పంచవర్ష ప్రణాళికా పథకాలు

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ 26 235 లక్షల మొత్తం ఖర్చుతో జైళ్ళ శాఖలో అమలుపరచ బడతాయని ఆ మొత్తంలో కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం చేటవు ది.

బాలుర జూనియర్ సర్టిఫైడ్ పాఠశాల (ఆంధ్ర ప్రాంతం), బాలుర సీనియర్ సర్టిఫైడ్ పాఠశాల (తెలంగాణా ప్రాంతం) విశాఖపట్నంలోని బోర్డర్స్ పాఠశాల విస్తరణ, సెంట్రల్ జైళ్ళలో సంక్షేమాధికార్లు, ప్రొబేషన్ హాస్టళ్ళు, రిసెప్షన్ హోమ్స్.

నిధుల కొరత కారణంగా ఇంతవరకు పై 1, 2 అంశాలలో తెలిపిన పథకాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగలిగింది. కాగా, మిగిలిన పథకాలను మున్ముందు మంజూరు కొరకు వాయిదా వేయడం జరిగింది. మంజూరు చేయబడిన రెండు పథకాలకు సంబంధించిన తాజా పరిస్థితి దిగువ తెలుపబడింది:

బాలుర జూనియర్ సర్టిఫైడ్ పాఠశాల, ఏలూరు: ఈ పాఠశాల 14-11-1962 తేదీన ప్రారంభించబడింది. ఆంధ్ర ప్రాంతంలో కోర్టులచే శిక్షవిధించబడిన వారిని చేర్చుకొనడం కోసం ఉద్దేశించబడింది. హైదరాబాద్‌లోని జూనియర్ సర్టిఫైడ్ పాఠశాలలలో వుంచబడిన ఆంధ్ర ప్రాంతపు బాలురు మొదటిలో ఈ పాఠశాలకు బదిలీ చేయబడ్డారు. క్రొత్తగా శిక్షించబడిన వారిని కూడ బదిలీ చేసే విషయం పరిశీలించబడుతోంది. దానిలో 400 మంది నేరస్థులను చేర్చుకోవడానికి వసతి వుండగా ప్రస్తుతం 268 మంది నేరస్థులు మాత్రమే ఉన్నారు ఈ పథకంకోసం 1963-64 సంవత్సరానికి బడ్జెట్టులో రూ. 2.02 లక్షల మొత్తం కేటాయించబడింది.

బాలుర సీనియరు సర్టిఫైడ్ పాఠశాల, హైదరాబాద్ : ఈ పథకం 1961-62లో ప్రారంభించబడి, 1962—63 లో కొనసాగించబడింది. ఈ రాష్ట్రంలో అటువంటి పాఠశాలలు లేకపోవడంవల్ల మద్రాసు పిల్లలశిక్షణ క్రింద శిక్ష విధించబడి ఇంకను ఆ రాష్ట్రంలోనే వున్న సీనియర్ బాలుర కొసం ఈ సంస్థ ఉద్దేశించబడింది. దీనికోసం ప్రభుత్వం ఇటీవల ఒక ప్రైవేటు భవనాన్ని ఎన్నిక చేసింది. సర్టిఫైడ్ పాఠశాలను వుంచడానికి అనువుగా ఉండేటట్టు భవనానికి అవసరమైన మార్పులు, చేర్పులు చేసిన తరువాత మద్రాసు రాష్ట్రంలో వున్న వారిని తీసుకరావడం జరుగుతుంది. ఈ పాఠశాలలో 400 మందికి వసతి నిర్ణయించబడింది. ఈ పథకంకోసం 1963-64 బడ్జెట్టు అంచనాలలో రూ. 2.06 లక్షల మొత్తం కేటాయించబడింది.

భవనాల మరమ్మతులు : ప్రస్తుత జైళ్లు నెలకొల్పిన కొన్ని భవనాలు చాల పాతపడి శిథిలావస్థలో వున్నవని ప్రభుత్వానికి తెలియజేయబడింది. ఈ విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి తక్షణం నిర్వహించవలసిన పనుల జాబితాను తయారు చేసింది. అయినప్పటికీ కొత్త భవనాలు నిర్మించడం గాని, ఇప్పుడున్న భవనాలకు పెద్ద మరమ్మతులుచేసి వాటిని పునరుద్ధరించడంగాని ఎక్కువ వ్యయంతో కూడుకున్న పని కాబట్టి నేటి ఆర్థిక పరిస్థితిలో అన్ని భవనాల విషయంలోను ఈ పనులను వెంటనే నిర్వహించడం సాధ్యం కాదని భావించబడింది అయితే ఆర్థికంగా వీలైనప్పుడల్లా ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మంజూరు చేయడానికి తర్యదు తీసుకోబడుతున్నాయి.

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆహార పదార్థాల దొంగతనం : జైళ్ళలో ఆహార పదార్థాలను విపరీతంగా దొంగిలించడం జరుగుతున్నదని, తత్ఫలితంగా ప్రభుత్వ నియమావళి క్రింద ఖైదీలకు ఇవ్వవలసిన ఆహారంకంటె చాల తక్కువగా ఇస్తున్నారనీ సభ్యులు తెలియజేశారు. ప్రత్యేకించి రాజమండ్రి సెంట్రల్ జైలు గురించి ఈ ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయాన్ని వెంటనే పరిశీలించింది. సెంట్రల్ జైలులో ఆహార పదార్థాల దొంగతనం అనేది ఏదీ లేదని గట్టిగా చెప్పవచ్చు. ఖైదీలకిస్తున్న ఆహారం సరిపోవడమే కాకుండా అనేక సందర్భాలలో వారు తినగలిగిన దాని కంటె ఎక్కువే ఇవ్వడం జరుగుతున్నది.

భవిష్యత్తు పథకాలు

ఈ శాఖ భవిష్యత్తులో నిర్వహించ దలచిన కొన్ని క్రొత్త కార్యక్రమాలను గురించి దిగువ వివరించదగినది :

నాగార్జున సాగర్‌వద్ద ఆరుబయలు జైలు

జైళ్ళలోని రద్దీని తగ్గించడానికి ఖైదీలు సంస్కారంపొంది శాసన బద్ధులైన పౌరులుగా రూపొందడానికి వారికి అవకాశం కల్పించాలన్న ప్రభుత్వ విధానాన్ని పురస్కరించుకొని నాగార్జున సాగర్ వద్ద ఆరు బయలు జైలు శిబిరం ఏర్పాటుచేసే పథకాన్ని ప్రభుత్వం మంజూరు జేసింది. ఈ జైలును ప్రారంభించడానికి ఏర్పాటన్నీ పూర్తి అయినాయి. 2-4-1963 తేదీ శ్రీరామ నవమి శుభ సమయాన దీనికి ప్రారంభోత్సవం చేయడానికి ముఖ్య మంత్రి సమ్మతించారు.

అనంతపురంలో వ్యవసాయ కాలనీ: రాయలసీమ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా, అక్కడ ఒక సెంట్రల్ జైలు ప్రారంభించాలని మొదట తలపెట్టబడింది. దీనిని అనంతపురంలో స్థాపించాలని కూడా అనుకోవడం జరిగింది. హైదరాబాదు నమీపంలో వున్న మౌలాలీ కాలనీ చూచిరిగానే ఖైదీల ఉపయోగార్థం రాయలసీమలో కూడా ఒక ఆరుబయలు వ్యవసాయకాలనీ ఏర్పాటు చేయాలన్న ప్రత్యామ్నాయమైన సూచనతో పాటు కొత్తప్రతిపాదనను ప్రభుత్వం క్రద్ధగా పరిశీలిస్తున్నది నెల్లూరు జిల్లాలోకూడా ఇటువంటి స్థలమే ఒకటి లభ్యంగా ఉందని తెలియవచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను పంపవలసిందిగా కోరడమైనది. ఈ సూచన ఆరు బయలు వ్యవసాయ కాలనీలు ఖైదీలకు ఎంతో ఉపయోగకరంగాను, లాభదాయకంగాను ఉండగలవని అధిక వ్యయంతో కొత్తగా జైలు నిర్మించే అవసరం కూడా దీనివల్ల వుండదని భావించబడుతున్నది.

జైలు పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ

ప్రస్తుతం సెంట్రల్ జైలులో బూట్లు, దుప్పట్లు, బ్యాండేజీ గుడ్డ, గాజు గుడ్డ, మొదలైన వస్తువులు తయారు చేసే వివిధ పరిశ్రమలు నిర్వహించబడుతున్నాయి. హైదరాబాద్‌లో వున్న సెంట్రల్ జైలులో సైనికులకు అవసరమైన మిలిటరీ బూట్లు, దుస్తులు కూడా తయారు చేయడానికి సదుపాయాలున్నాయి. రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన అవసరాలను సాధ్యమైన మేరకు తీర్చడానికి అనువుగా ప్రస్తుతమున్న పరిశ్రమలను పునర్వ్యవస్థీకరించే అవకాశం గురించి భారత ప్రభుత్వంతో సంప్రతిస్తూ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

మరో ప్రధానవిషయం ఏమిటంటే, రాష్ట్రంలోని కొన్ని సెంట్రల్ జైళ్ళలోను, జిల్లాజైళ్ళలోను వుండే ఖైదీలు, వారికిచ్చే ఆహారంలో కొంత భాగాన్ని, కొంతకాలంపాటు వదలుకొని, ఆ విధంగా మిగిల్చినదాన్ని దేశం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితిని గుర్తించి, మన జవానులపట్ల తమ సానుభూతికి తార్కాణంగా దేశ రక్షణ నిధికి విరాళ మిచ్చేటందుకు నిర్ణయించుకున్నారు వారి అభీష్టాన్ని ప్రభుత్వంవారు సంతోషంతో అంగీకరించారు.

జైలు పరిపాలనా విధానాన్ని ప్రగతి శీలతతో సంస్కరించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేసట్టింది. ప్రభుత్వం వారి ఈ కార్యక్రమంపట్ల జైళ్ళశాఖ హర్షాన్ని వెలిబుచ్చి ఉత్సాహం ప్రదర్శించింది. జైలు శాఖాధికార్లు జైళ్ళ నిర్వహణపై రాష్ట్ర స్థాయిలో సదస్సు నొకదాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఇటీవల కోరారు ఈ సదస్సు 1963 ఏప్రిల్ లో జరుగుతుంది. అధికార్లు జైళ్ళ సంస్కరణ విషయంలో ఎంతో ఉత్సాహం చూపుతున్నారంటే నేటి అత్యయిక పరిస్థితి దృష్ట్యా, ఖర్చు తగ్గించవలసిన ఉద్దేశంతో వారు సదస్సులకు హాజరయ్యేటప్పుడు సాధారణంగా వారికిచ్చే భత్యాలను కూడా ఈ సదస్సుకు వచ్చేటప్పుడు వదలుకోవలసిన సందర్భాలయారు. ఇది ఎంతో ముదావహమైన విషయం. దురదృష్టవంతులైన ఖైదీలు అనేక మంది సభ్య సమా

"ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి"

దేశాభివృద్ధి సాధనకు ఇది అవసరమని బొంబాయి సభలో శ్రీ నెహ్రూ వివరణ

బొంబాయి, మార్చి 21—

దేశాభివృద్ధి సాధనకు వీలుగా ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని, వాతావరణాన్ని కలిగించడం అవసరమని ప్రధాని నెహ్రూ నేడు సూచించారు.

ఉత్తర బొంబాయికి సుమారు 20 మైళ్ళ దూరంలోవున్న గోర్గాన్‌వద్ద సీతా కంపెనీ పరిశోధనా కేంద్రానికి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తూ ఇలా ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కొంత వరకు కృషి జరుగుతున్నదన్నారు.

విజ్ఞాన శాస్త్రంవల్ల, శాస్త్రీయ పరిశోధనవల్ల తనకుగల అభిమానంవల్లనే ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం చేయడానికి తాను సంతోషంతో అంగీకరించినట్టు శ్రీ నెహ్రూ చెప్పారు.

వైద్య చికిత్సా విధానాలలో శాస్త్రీయ పరిశోధన నిష్ఫలాన్ని తీసుకువచ్చినదని, ఈ దృష్టితోనే స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి విరివిగా లేబోరేటరీలు, పరిశోధన సంస్థలు నెలకొల్పాలని ప్రభుత్వం యత్నిస్తూ వచ్చినదన్నారు.

ఈ పరిశోధనా సంస్థలు మంచి మేలు చేయడం మాత్రమేగాక పెక్కుమంది యువకులను మంచి శాస్త్రవేత్తలుగా తయారు చేసినవని ఆయన అన్నారు.

ఇండియాలోని స్విస్ రాయబారి కూడా ఈ సభలో ప్రసంగించారు.

"కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయాలి"

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైన కాంగ్రెస్ కార్యకర్తల సభలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ఒక్కటే సాంఘిక, ఆర్థికాభివృద్ధిని సాధించగలదన్నారు.

కాంగ్రెస్ ప్రజాసంస్థగా ఎలా రూపొందినది ఈ సభలో శ్రీ నెహ్రూ వివరించారు.

కాంగ్రెస్ సాగించవలసిన కృషి యింకా ముగియలేదన్న విషయాన్ని వివరించడానికే దాని గత చరిత్రను తెలుపుతున్నట్టు శ్రీ నెహ్రూ చెబుతూ విజ్ఞానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించడంకంటె యిప్పుడు కాంగ్రెస్ సంస్థ సాధించవలసినది మరింత మహత్కార్యమన్నారు.

చైనావల్ల దేశానికి ముప్పు ఏర్పడిన కారణంగాను, దేశంలో ఆలోచన పద్ధతి కొంత తప్పుదారి పడుతున్నందునను కాంగ్రెస్‌వాదులు మరింత దీక్షతో పనిచేసి పార్టీ సిద్ధాంతాలను విశేషంగా వ్యాప్తిలోకి తేవాలన్నారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ స్వతంత్ర పార్టీ విధానాలను గురించి ప్రస్తావిస్తూ అభివృద్ధి నిరోధకమైన ఈ పార్టీ ఇండియా ప్రయోజనాలకు అనుగుణంగా లేదని, అది ఈ దేశంలో ఎన్నడూ స్థిరపడజాలదని అన్నారు.

గాంధీజీ నాయకత్వం కింద కాంగ్రెస్ ప్రజాసంస్థగా రూపొందినప్పటి నుంచి దేశంలో రాజకీయ, ఆర్థిక, సాంఘిక విప్లవాన్ని తీసుకు రావడానికి అది కంకణం కట్టుకున్నదని, వాటిలో మొదటిది సాధించబడినదని, మిగిలిన వాటి సాధనకు కృషి జరుగుతున్నదని అన్నారు.

కాంగ్రెస్ సోషలిజంను తన లక్ష్యంగా నిర్ణయించుకున్నదని, అందరికి సమానావకాశాలుండే సమాజాన్ని సృష్టించడానికి పూనుకున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలను వ్యతిరేకించే వారు ఆ పార్టీలో వుండడం తగదని ప్రధాని హెచ్చరించారు.

కుల, మతతత్వాలకు కాంగ్రెస్ వ్యతిరేకమని వాటి నిర్మూలనకు కాంగ్రెస్‌వాదులు పాటుపడాలని ఆయన ఉద్బోధించారు.

కాంగ్రెస్‌ను సమైక్యతతో కూడిన పటిష్ఠమైన సంస్థగా రూపొందించవలసిందిని శ్రీ నెహ్రూ కోరారు.

భార్య, పిల్లల హత్య

దివి తాలూకా గ్రామంలో దుస్సంఘటన

(ఆంధ్రజ్యోతి విలేకరి)

ఐందరు, మార్చి 21— కృష్ణా జిల్లా దివి తాలూకాలోని లింగారెడ్డిపాలెం శివారైన జడగువారిపాలెంలో గతరాత్రి అప్పికట్ల వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి తన భార్యమునెమ్మను, ఇద్దరుకుమార్తెలను పొలంగుతో పొడిచి చంపివేసినట్టు నే డిక్కడకు అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

నేరస్థుని కోడూరు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ బి ఎల్ ఎన్. మూర్తి అరెస్టు చేసినట్టుకూడా తెలుస్తున్నది.

తన భార్యకు, తన సోదరునితో అక్రమ సంబంధంవున్నదని, అందువల్ల ఆమె శీలాన్ని శంకించి ఆమెను, ఇద్దరు కుమార్తెలను హత్య చేశానని నిందితుడు వొప్పుకొన్నట్టు తెలుస్తున్నది.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామకృష్ణశెట్టి, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ నారాయణరావు నాయుడగార్లు హత్యజరిగినప్రాంతానికి వెళ్ళి దర్యాప్తు జరుపుతున్నట్టు కూడా తెలియ వచ్చింది.

విద్యార్థులకు ఎన్. సి. సి. శిక్షణ

ఏర్పాట్లు జరిగినట్టు డాక్టర్ శ్రీమాలి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21—దేశంలోని యూనివర్సిటీలు, కాలేజీలు విద్యార్థులకు ఎన్. సి. సి., ఎ. సి. సి. శిక్షణ నివ్వడానికి ఏర్పాట్లు పూర్తి చేసినవని తన మంత్రిత్వ శాఖకు చెందిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ స్థాయీ సంఘ సమావేశంలో విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి చెప్పినట్టు తెలియవచ్చింది.

అయితే యిందుకు జులై నెలలో ప్రారంభమయ్యే విద్యాసంవత్సరం నుంచి మాత్రమే రక్షణ మంత్రిత్వ శాఖ సన్నద్ధం కాగలదని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

అన్ని స్కూల్సులోను ఫిజికల్ ట్రయినింగ్ కార్యక్రమాలు ప్రవేశపెట్టాలన్న అభిప్రాయాన్ని శ్రీమాలి వ్యక్తం చేశారు.

కాని స్కూల్సులో జాతీయ క్రమశిక్షణ పథకాన్ని, ఎ. సి. సి. కార్యక్రమాన్ని ఒకేసారి ప్రవేశ పెట్టడం సాధ్యం కాదని, అలా చేస్తే నిబ్బందిని పెంచవలసివస్తుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతానికి ఎన్. సి. సి., ఎ. సి. సి. కాలేజీలలో మాత్రమే ప్రవేశపెట్టబడాలని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో జరిగినఅయిదవ హరిజన, గిరిజన హాస్టల్ కార్య నిర్వాహకుల సమావేశంలో అధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య ప్రసంగిస్తున్నప్పటి ఫొటో

నిర్బంధంగా జీవిత భీమా

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వర్తింపు

హైదరాబాద్, మార్చి 21— రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు అందరూ ప్రదేశ్ జీవిత భీమా సంస్థలో నిర్బంధంగా భీమా చేసికొనాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

నేటి గెజెట్‌లో ప్రచురించిన ఈ ఉత్తరువు 1963 మార్చి ఒకటవ తేదీ నుంచి అమలులోనికి వస్తుంది.

అయితే ఈ ఉత్తరువు 45 సంవత్సరాలు నైబడిన వారికి, తాత్కాలికోద్యోగులకు, వైద్యరీత్యా అర్హులు కానివారికి, చివరి గ్రేడు ఉద్యోగులకు మాత్రం వర్తించదు.

"ఆహార పరిస్థితి సంతృప్తికరం"

అత్యయిక స్థితినికూడా మనం తట్టుకొనగలిగామని లోకసభలో శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21—

అత్యయిక పరిస్థితిలో కూడా మొత్తం దేశంలో ఆహారం పరిస్థితి సంతృప్తికరంగా వుందని ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో చెప్పారు.

తన మంత్రిత్వశాఖకు సంబంధించిన పద్దులపై లోకసభలో జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ, వ్యవసాయ రంగంలో రైతులకు లాభదాయకమైన కార్యక్రమాలను చేబట్టగలమని, చక్కెర విషయంలో కూడా లాభసాటి విధానాలను అవలంబించగలమని వాగ్దానం చేశారు.

గత ఆరు నెలలోను - అంటే అత్యయిక పరిస్థితిలో ఆహార పరిస్థితి సంతృప్తికరంగానే వుందని, వర్తకులతో సహా అందరూ ఉచితరీతిని ప్రవర్తించారని ఆయన అన్నారు.

అత్యయిక పరిస్థితిలో - రెండవ ప్రపంచ యుద్ధం సమయంలోవలె ధరలు పెరుగుదల మొదలైనవి సంభవించ లేదని ఆయన చెప్పారు.

చక్కెర పరిస్థితిని ఎల్లవేళలా పరిశీలిస్తున్నామని, 1963 - 64 పంటల కాలంలో చక్కెర ఉత్పత్తిని 32 లక్షల టన్నుల నుంచి 33 లక్షలకు హెచ్చించే నిమిత్తం తగు ప్రోత్సాహాన్ని యివ్వడానికి ఎటువంటి చర్యలను తీసుకొనాలన్న విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వివరించారు.

ఈ స్థాయికి ఉత్పత్తిని పెంపొందింపజేయడానికి అవసరమైన ప్రతిచర్యను తీసికొనగలమని ఆయన అన్నారు.

చెరకు ఉత్పత్తి దారులకు తగుప్రోత్సాహాన్ని కల్పించాలని కోరినట్టయితే సమయం వచ్చినప్పుడు తప్పక కల్పించగలమని ఆయన చెప్పారు.

రైతులు పొందిన మొత్తాన్ని ఎటువంటి పరిస్థితులలోను అతని నుంచి తిరిగి రాబట్టుకొనడానికి వీలులేని విధంగా ప్రోత్సాహ పథకాలను రూపొందించవలసి వుందని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలోని చక్కెర ఉత్పత్తి లక్ష్యాన్ని 35 లక్షల టన్నులనుంచి 40 లక్షల టన్నులకు హెచ్చించడానికి తాము యత్నిస్తున్నామని, దీనివలన అయిదు లక్షల టన్నుల చక్కెరను అంతర్జాతీయ ధరతో నిమిత్తం లేకుండా - ఎగుమతి చేయడానికి వీలువడుతుందని ఆయన వెల్లడించారు.

చక్కెర ఉత్పత్తి లాభసాటిగా రూపొందనున్నదని ఆయన అన్నారు.

చెరకు ఉత్పత్తి పెంపుదలకు అదనంగా ఒక కోటి రూపాయలను ఖర్చు పెట్టాలన్న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, పంజాబ్, బిహార్‌లో కూడా ఇలా జరగడానికి తగు చర్యలను తీసికొనవలసి వుందని చెప్పారు.

చెరకును పండించే రైతు ఏ విధంగా బాధపడడానికి తాను అనుమతించబోనని, రైతు తగు విధంగా ప్రోత్సాహం లభించే రీతిలో భావి విధానం వుండగలదని, చెరకును చక్కెర ఉత్పత్తికి గాక, బెల్లం తయారీకి మరలించే అవకాశం వుండబోదని ఆయన అన్నారు.

దేశంలో చక్కెర పరిశ్రమ సాధించిన పురోగతిని శ్రీపాటిల్ వివరిస్తూ, ఎనిమిది సంవత్సరాల క్రితం 14 లక్షల టన్నుల చక్కెరను దిగుమతి చేసుకొనే వారమని, ఇప్పుడు పరిస్థితి మారిపోయి అయిదు లక్షల టన్నుల సరకును ఎగుమతి చేస్తున్నామని చెప్పారు.

యంత్రాల సాయంతో విస్తృతంగా వ్యవసాయం చేయవలసిన అవసరం ఎంతో వున్నదని, ప్రస్తుతం దేశంలో సాగులోనికి రావలసిన భూమి ఏమీ లేదని, ఒకవేళ ఏదయినా వున్నట్టయితే వాటిని అడవుల పెంపకానికి ఉపయోగించగలమని ఆయన ప్రకటించారు.

ఉత్పత్తిని హెచ్చించడానికి వీలుగా రైతుకు తగినంత ప్రోత్సాహాన్ని కల్పించవలసి వుందని ఇండియా వ్యవసాయరంగం ప్రస్తుతం పునర్వ్యవస్థీకరించబడుతున్నదని ఆయన అన్నారు.

శ్రీ పాటిల్ ప్రసంగం తర్వాత సభవారు ఆహార, వ్యవసాయ శాఖ నద్దులను పూర్తిగా ఆమోదించారు.

భీమవరం వద్ద కాలువలో శవం

భీమవరం, మార్చి 22—ఇక్కడకు 4 మైళ్ళ దూరంలో వున్న వాండ్రం కాల్వలో 18 తేదీ సాయంత్రం ఒక స్త్రీ శవం కనుపించగా తాలూకా పోలీసువారు రిపోర్టుపై దానిని పైకి తీయించి శవపంచాయతీ జరిపించారు.

ఆ శవం వుండి అగ్రహారం కావురస్తులు శ్రీ కొండూరి రామలింగయ్యగారి భార్య కామేశ్వరమ్మ గారిదయినట్టు బంధువులవల్ల నిరూపించ బడింది. శవం వంటిమీద కొన్ని ఆభరణాలుకూడా వున్నాయట. ఆమె మరణానికి కారణం తెలియటంలేదని శవ పంచాయతీవారు అభిప్రాయ పడుతున్నారు. డాక్టరు శ్రీ యన్. రంగారావు శవపరీక్ష జరిపారు.

లిబియా ప్రధానిగా డాక్టర్ ముయిద్దీన్ ఫికిని నియమితులైనట్టు ట్రిపోలి వార్త.

ఆర్. టి. సి. బస్సుల సక్రమ నిర్వహణ

పరిస్థితి క్రమంగా చక్కబడుతున్నదని అసెంబ్లీలో మంత్రి శ్రీ గురుమూర్తి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21—

ఆంధ్ర జిల్లాలలో రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సులు సరిగా నడవకపోవడానికి దానిలో పనిచేస్తున్న కార్మికులే కారణమని కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు అసెంబ్లీలో అన్నారు.

రవాణా, కార్మికశాఖల పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చిన్న తడువాత పద్దులను అసెంబ్లీ ఆమోదించింది.

రోడ్డు రవాణా సంస్థ బస్సులు సరిగా నడవక పోవడానికి మంత్రి మూడు కారణాలను పేర్కొన్నారు.

రోడ్లు సరిగా లేకపోవడం, బస్సుల విడిభాగాలు లభించకపోవడం, కార్మికులు సకాలంలో పనికిరాకపోవడం కారణాలని ఆయన వివరించారు.

ఆర్. టి. సి. ఆధ్యక్షుడుగా శ్రీ కటారివియమించిన తరువాత ఈ సంస్థ బాగా పని చేస్తున్నదని. కొంత కాలానికి పరిస్థితి పూర్తిగా చక్కబడ వచ్చునని ఆయన అన్నారు.

కార్మికులు తరచుగా పనిలోకి రాకపోవడానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని, వారికి ఉత్సాహం కల్గించడానికి కొన్ని చర్యలు గైకొంటున్నామని ఆయన వివరించారు.

26 పట్టణాలలోను, పట్టణప్రాంతాలలోను ప్యాసింజరుషెడ్లు నిర్మించడానికి రుణ్ణు మంజూరైనదని ఆయన చెప్పారు.

విజయవాడ, ఏలూరులలో కార్మికులకు గృహాలు నిర్మించడానికి పథకాలు తయారవుతున్నవని ఆయన వెల్లడించారు.

విజయవాడలో ప్రాంతీయ వర్క్షాపు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నవని ఆయన వెల్లడించారు.

కడపలోకూడా అలాంటి వర్క్షాపు నిర్మాణానికి ఆలోచన జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు.

ప్రయాణీకులను బస్సులలోకి ఎక్కించడంలోను, దింపడంలోను కండక్టర్లు తోడ్పడడం లేదన్న విమర్శను గురించి ఆయన ప్రస్తావించి, కండక్టర్లు తోడ్పడాలని నిబంధనలలో స్పష్టంగా వున్నదని ఆయన వివరించారు.

భీమవరం డిపోలో పరిస్థితులు ఆధ్వాన్నంగా వున్నమాట నిజమేనని ఆయన అంగీకరించారు.

కార్మికశాఖ పద్దులపై జరిగిన చర్చకు ఆయన జవాబు చెబుతూ, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య కేవలం ఎంప్లాయిమెంటు ఎక్చేంజిల వల్ల తీరేది కాదని ఆయన చెప్పారు.

వ్యవసాయ కూలీల కనీసపు వేతనాల శాసనాన్ని గురించి ఆయన ప్రస్తావించి, ఈ శాసనం ఆమోదింపబడి మూడేళ్ళయినా, ఎవరిద్వారా అమలుపరచాలో నిర్ణయించలేక, దాన్ని అలాగే వుంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

రెవిన్యూశాఖ ద్వారా అమలు పరచితే అదనంగా 12 లక్షలు కాగాలదని ఆయన చెప్పారు.

కార్మిక శాఖ నిర్వాహణలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన యూనియన్‌లకు ప్రోత్సాహమివ్వబడుతున్నదన్న ఆరోపణను ఆయన ఖండించారు

వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని అమలు పరచడానికి కార్మిక శాఖ సాధ్యమైనంతగా కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

కార్మికులు రక్షణ నిధికి విరివిగా విరాళాలిచ్చినందుకు ఆయన అభినందించారు.

పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని కార్మికులు అమలు జరుపుతున్నా, కొన్ని సందర్భాలలో యజమానులే అమలుపరచడంలేదని ఆయన విమర్శించారు.

మంత్రి సమాధానానికి విమ్మట పద్దులను అసెంబ్లీ ఆమోదించింది.

కేరళలోని పాఠశాలలలో హిందీభాషలో ఉత్తీర్ణులు కావడానికి నూటికి 35 మార్కులు రావలెనని నిర్ణయించినట్టు తిరువేంద్రం వార్త.

నా నుంచి జెనీవాకు ఈ నెల 20 వ తేదీన బయలుదేరి దారితప్పిపోయిన సౌదీ అరేబియా రాజుకు చెందిన విమానంకోసం దక్షిణ ఆల్ప్ ప్రాంతంలో గాలిస్తున్నట్టు తెలుస్తున్నది.

చైనా సహాయంతో నేపాల్‌లో సిమెంటు ఫ్యాక్టరీ

నిర్మాణ వార్త నిజం కాదని ఖట్మండూ ఖండన

ఖట్మండూ, మార్చి 21—చైనా సహాయంతో నేపాల్‌లో సిమెంటు ఫ్యాక్టరీ నిర్మించే విషయమై సర్వే కొనసాగుతున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్త నిరాధారమైనదని నేపాల్ ప్రభుత్వం మొన్న ఇక్కడొక అధికార ప్రకటనలో తెలియజేసింది.

విదేశ సహాయం విషయంలో ఇటువంటి దుష్ప్రచారాన్ని కొనసాగించడం బాధ్యతా రహితమేగాక, గర్హనీయమని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నది.

'నయాసందేశ్' అనే స్థానిక దినపత్రిక సైతం వార్తను ఇటీవల ప్రకటించింది.

రష్యాచే మరొక ఉపగ్రహం ప్రయోగం

మాస్కో, మార్చి 21—సోవియట్ యూనియన్ నేడు కాస్మోస్ - 13 అనే మరొక ఉపగ్రహాన్ని ప్రయోగించినట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ ఉపగ్రహంతో అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన శాస్త్రీయ పరికరాలు వున్నాయి.

ఇండియా - చైనా సరిహద్దు వివాదం

గౌరవప్రదంగా పరిష్కారానికి యత్నించాలని లావోస్ కంబోడియాల విజ్ఞప్తి

నాంఫెన్, మార్చి 21—ఇండియా, చైనాలు తమ సరిహద్దు వివాదాన్ని "గౌరవప్రదమైన" ప్రాతిపదికపై పరిష్కరించుకొనడానికి తమ శాయశక్తులా కృషి చేయాలని కంబోడియా, లావోస్‌లు నేడొక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేసినవి.

రాజు సవంగ్ వతన, ప్రధాని సువన్న ఫూమాల నాయకత్వానగల లావోషియన్ ప్రభుత్వ ప్రతినిధివర్గం నాంఫెన్ నుంచి స్వదేశానికి మరలి వెడుతున్న సందర్భంలో ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

లావోషియన్ సమస్యలను పరిష్కరించడానికి ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ చేసిన కృషికి కంబోడియా అధినేత ప్రశంసించినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతియుత సహజీవన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడమే తమ ఉభయదేశాల లక్ష్యమని ప్రకటనలో వివరించారు.

అణ్యరాజ్య సమితిలో చైనా హక్కుల పునరుద్ధరణకు అనుసంధానమై కృషి జరగాలని, సాధారణ, సంపూర్ణ నిరాయుధీకరణ సాధనకు లావోస్, కంబోడియాలు తమ శాయశక్తులా యత్నించగలవని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

చైనాకు, ఇండియా మిత్రులైన అన్ని దేశాలవారు ఆ ఉభయ రాజ్యాల సరిహద్దు వివాదం పరిష్కారానికి సాయపడాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నగరం సమితి ప్రాంతంలో పన్నులు పూర్తిగా వసూలు

రాజోలు, మార్చి 22—నగరం పంచాయతీ సమితి ప్రాంతంలో అప్పనపల్లి, గెద్దాడ, మాకనపాలెం పంచాయతీలలో 1962-63 సంవత్సరానికి పన్నులన్నీ పూర్తిగా వసూలు చేయబడ్డాయి.

పన్నులు పూర్తిగా వసూలు చేసినందుకు సమితి సమావేశంలో సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి ఆయా పంచాయతీలను అభినందించారు.

అప్పనపల్లి పంచాయతీకి శ్రీ అల్లూరు వెంకట పతిరాజు, గెద్దాడకు శ్రీ కలిగితి గణపతి, మాకనపాలెంకు శ్రీ మద్దాల సత్యనారాయణమూర్తి గారలు అధ్యక్షులు.

విజయవాడలో కొత్త ఆసుపత్రి

ఆధునిక వసతులతో నిర్మించడం అత్యవసరమని అసెంబ్లీలో సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21—

విజయవాడలో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త ఆసుపత్రిని నిర్మించవలసిన అవసరం ఎంతో వున్నదని శ్రీయుతులు టి. వి. ఎస్. దళపతిరావు, టి. బోతరాజుగార్లు నేడు అసెంబ్లీలో చెప్పారు.

వైద్య శాఖ నద్దులపై నేడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు డాక్టర్ దళపతిరావు మాట్లాడుతూ అన్ని వసతులుగల ఆసుపత్రి నుంటూరులో వున్నప్పటికీ, విజయవాడలో కూడా ఆధునిక వసతులతో కొత్త ఆసుపత్రిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, నిజామాబాద్ నగరాలలో 14 ఆసుపత్రులు వుండగా 20 లక్షల జనాభాగల కృష్ణా జిల్లాకు విజయవాడలో నైనా కనీసం ఒక పెద్ద ఆసుపత్రి వుండాలని ఆయన చెప్పారు.

ఆధునిక వసతులుగల ఆసుపత్రిని స్థాపించి పూనుకొన్నట్టయితే వైద్య కళాశాల ప్రారంభానికై నిధులను యివ్వడానికి ప్రజలు ముందుకు రాగలరని ఆయన తెలియజేశారు.

గత సంవత్సరం విజయవాడలో కలరా వ్యాధి ప్రబలినప్పుడు దాని నిరోధానికి వైద్య శాఖామంత్రి చేసిన కృషిని ఆయన అభినందించారు.

శ్రీ బోతరాజు మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలలో విజయవాడ జనాభా 80 రెట్లు పెరిగినా, వైద్యసౌకర్యాలు మాత్రం దానికి అనుగుణంగా లేవని అన్నారు.

భారత భూభాగంపై చైనీయులు జరిపిన దాడిలోకంటె ఎక్కువమంది గత వేసవి రాష్ట్రంలో కలరా తగిలి కనిపోయి వుండవచ్చునని ఆయన చెప్పారు. విజయవాడలోని మూడు లక్షల మంది ప్రజలకు తగిన వైద్య సౌకర్యాలను కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం వున్న ఆసుపత్రిలో మందులు లేకపోవడం వల్ల అది దేవుడులేని దేవాలయం లావుందని, కొత్త ఆసుపత్రికి శంకుస్థాపన జరిగినందు వల్ల దాని నిర్మాణానికి పూనుకొనాలని ఆయన చెప్పారు.

అంతకు ముందు శ్రీ వి. శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ, శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్య శాఖామంత్రిగా వున్నప్పుడు సహకార ఆరోగ్య పథకాన్ని రూపొందించారని, దాని విషయ మేమైందని అడిగారు.

ఆరోగ్య పథకాలకు జరిగే కేటాయింపులు నానాటికి తగ్గిపోతున్నవని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు హెచ్చు ప్రాధాన్యాన్ని యివ్వాలని ఆయన చెప్పారు.

వైద్య పట్టభద్రులను కొంతకాలంపాటు నిర్బంధంగా గ్రామీణ ప్రాంతాలలో పని చేయించాలని, వైద్య శాఖలో ప్రాంతీయ డైరెక్టోరేట్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ప్రకృతి వైద్యానికి అయిదు లక్షల రూపాయలను మంజూరు చేయాలని శ్రీ సి. మూర్తిరాజు కోరారు.

ప్రభుత్వ వైద్యులు ప్రయివేటు ప్రాక్టీసు చేసికొనడానికి అనుమతించ కూడదని, వ్యాధి నిరోధక చర్యల వల్ల ఎక్కువ శ్రద్ధను తీసికొనాలని శ్రీ సి. డి. నాయుడు చెప్పారు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, ఆత్మకూరులో ఆసుపత్రి నిర్మాణానికి నిధులను యివ్వడానికి ప్రజలు ముందుకు వచ్చినప్పుడు, ఆసుపత్రిని తమ నిధులతోనే నిర్మించగలమని ప్రభుత్వం తెలియజేసినదని కాని ఇంతవరకు ఎటువంటి పని జరగలేదని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేసే వైద్యులకు వసతి గృహాలను కట్టియివ్వాలని ఆయన సూచించారు.

శ్రీ బోతరాజు మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలలో విజయవాడ జనాభా 80 రెట్లు పెరిగినా, వైద్యసౌకర్యాలు మాత్రం దానికి అనుగుణంగా లేవని అన్నారు.

ఖోగిసేవ ప్రభుత్వ ఆసుపత్రికో లేడీ డాక్టరును నియమించాలని శ్రీమతి లక్ష్మీదేవి కోరారు.

కొన్ని ఆసుపత్రులలో వైద్యులే లేరని శ్రీ కె. గురుస్వామిరెడ్డి విన్నవించారు.

జిల్లా ఆసుపత్రులలో రద్దీ తగ్గడానికి వీలుగా తాలూకా ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని శ్రీ ఎన్. సత్యనారాయణరావు సూచించారు.

ప్రతి గ్రామంలోను డిస్పెన్సరీలను ఏర్పాటు చేయాలని శ్రీ కె. నాగన్న చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ వైద్య సౌకర్యాలను కల్పించాలని శ్రీ ఎం. రామగోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు

భోపాల్‌లోని భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో తొలిసారిగా నాలుగుట్రాన్సు మోటార్లను ఉత్పత్తి చేసినట్టు తెలియ వచ్చింది

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, మార్చి 21—

ఓపెనింగ్	...	34.81
క్లోజింగ్	...	34.87

నదీ జలాల వివాదం:

ముఖ్యమంత్రులతో త్వరలో ప్రధాని నెహ్రూ చర్చలు జరిపే సూచన

బెంగుళూరు, మార్చి 21—

వచ్చేకొద్ది రోజులలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీలో వుండనున్నందున ఆ సమయంలో కృష్ణా, గోదావరి నదీ జలాల వివాద పరిష్కారానికి ప్రధాని నెహ్రూ యత్నించవచ్చునని ఇక్కడికి చేరిన సమాచారం తెలుపుతున్నది.

ఈ వివాదంపై మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రలకు చెందిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల బృందం తర్వాత మైసూరు, మహారాష్ట్ర సభ్యులు ప్రధాని నెహ్రూ కొక మెమొరాండం అందజేసినట్టు కూడా తెలిసింది.

ఇది ఇలావుండగా కేంద్ర నీటి పారుదల, విద్యుత్శక్తిశాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ కేంద్ర మంత్రివర్గంలోని ఈ మూడు రాష్ట్రాలకు చెందిన తన సహచరులతో చర్చలు జరపగలరని తెలియవచ్చింది.

ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఈ నెలాఖరుకు ముందుగానే ప్రకటించబడగలదని భావిస్తున్నారు.

మైసూరు ఎం. పి. ల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 21— కృష్ణా, గోదావరి జలాల వివాదం విషయంలో తమ రాష్ట్రం వాదాన్ని వివరించే నిమిత్తం ప్రధాని నెహ్రూను, కేంద్ర మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను కలుసుకొనాలని మైసూరుకు చెందిన పార్లమెంటు కాంగ్రెసు సభ్యులు నేడు నిర్ణయించారు.

ఈ వివాదానికి సంబంధించిన తాజా పరిణామాలను గురించి చర్చించే నిమిత్తం ఈ సభ్యులు నేడు సమావేశమయ్యారు.

ఈ సమావేశానికి హాజరైన వారిలో కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి, శ్రీయుతులు ఏ. పి. జెయిన్, సి. ఆర్. ఐనవ్వులు వున్నారు.

భూటాన్ మహారాజు ఆరోగ్య పరిస్థితి

ఆందోళనకరంగా వున్నట్టు వార్త

గాంగ్‌టక్, మార్చి 21— భూటాన్ మహారాజు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలియజేస్తున్నవి.

భూటాన్ మహారాజుకు కొంతి రోజుల క్రితమే స్వల్పంగా గుండెపోటు వచ్చింది. వైద్యులు, నర్సులు అప్పుడే ఆయనకు చికిత్స చేయడానికి వెళ్ళారు.

రక్షణ నిధికి రెండు బంగారు ఉంగరాలు

హైదరాబాద్, మార్చి 22— హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో మేయర్ ద్వారా మార్చి 15 వ తేదీతో అంతమైన వారంలో జాతీయ రక్షణనిధికి విరాళాలుగా రెండు బంగారు ఉంగరాలు వసూలైనవి.

వ్యక్తులవద్ద కుదువ బెట్టిన ఆభరణాలు

విడిపించుకొనడం నిషేధంకాదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21— బంగారు కంట్రోలు ఉత్తరువు పరిధిలో డీలర్లుకాని వ్యక్తుల వద్ద కుదువబెట్టిన ఆభరణాలను విడిపించుకొనడాన్ని ఉత్తరువు నిషేధించ లేదని, ఆర్థిక మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన చేసింది.

డీలర్లవద్ద కుదువబెట్టిన ఆభరణాల విషయంలో కంట్రోలు ఉత్తరువులోని నిబంధనల క్రింద విక్రయించబడే వస్తువులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా వాటిని వరిగణిస్తారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

పెత్తందారు

"ఉచిత నాటకం"

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

బందరు సమావేశంలో చర్చ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 22 — విలేజివలంటీర్స్ ఫోర్సు, డిఫెన్సు లేబరు బ్యాంకులకు సంబంధించిన సమావేశం జిల్లా పరిషత్తు ఆఫీసులో ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశాన్ని కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం ప్రారంభించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షత వహించారు.

పంచాయతీ సమితుల గ్రామసర్వాధికారులు, బ్లాకు విస్తరణాధికారులు, తదితర అధికారులకు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పథకం పాలనాపాలన విషయంలో ఎట్టి సహకారం అవసరమో దానిని ప్రజలనుంచి ప్రభుత్వంనుంచి సంతరించుకునేందుకు జిల్లా అధికారులు సలహా లిచ్చారు.

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం. విభాస్కరరావు, పశుసంగాభివృద్ధి అధికారి శ్రీ ఐ. విజయరాజు, శ్రీ సంక్షేమశాఖాధికారిణి, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కిమ్మల అప్పారావు శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులు తదితర అధికారులు తమ శాఖలకు సంబంధించిన అనేక విషయాలను వివరించారు.

సభా ప్రారంభంలో పరిషత్తు కార్యదర్శి శ్రీ బ్రహ్మాండం బాలకృష్ణమూర్తి సమావేశం ప్రాధాన్యాన్ని వివరించారు.

తాడేపల్లిగూడెంలో ఆస్తిపన్ను పెంపుదల

'రిట్' వేయడానికి

రేట్ పేయర్స్ సంఘం నిర్ణయం

తాడేపల్లిగూడెం, మార్చి 22— స్థానిక రేట్ పేయర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఇటీవల శ్రీ బి. ఆర్. రావు అధ్యక్షతన జరిగింది. స్థానిక మునిసిపాలిటీవారు ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఆస్తిపన్నును పెంపుదలచేస్తూ చేసిన నిర్ణయాన్ని విలుపుదల చేయడానికి 'రిట్' దరఖాస్తు దాఖలు చేయాలని నిర్ణయించారు. ఆస్తిపన్ను పెంచడం అన్యాయమని, మునిసిపాలిటీ పౌర సౌకర్యాలు మెరుగు పరచలేదని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

పెక్కుమంది రేట్ పేయర్లు కొత్త పన్నును తగ్గించ వలసినదిగా రిజిస్టర్ దరఖాస్తులు సమర్పించారు

గుంటూరులో సంతాప సభ

గుంటూరు, మార్చి22— పాతగుంటూరు యాదవ హైస్కూల్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ బాదినేడి రామయ్య మృతికి సంతాపం వెల్లడిస్తూ శ్రీ బి. రామకోటయ్య అధ్యక్షతన సభ జరిగింది

శ్రీ రామయ్య 5వ తేదీన హృద్రోగంతో మరణించారు. వీరు యాదవ ప్రాథమిక పాఠశాల స్థాపనకు ఒక ఎకరం భూమి, హైస్కూలుకు రు 5000 లు విరాళంగా యిచ్చారు.

సభకు ముందు శ్రీ రామయ్య చిత్రపటాన్ని పాతగుంటూరులో ఊరేగించారు. శ్రీ పుల్లారావు సంతాప సందేశాలు తెలిపారు. శ్రీయుతులు బాదినేడి సత్యనారాయణ (కార్యదర్శి) పాశం వెంకటేశ్వరరావు. కె. అంకమ్మ. టి. వి. జేనియల్ (హెడ్ మాస్టర్), హనుమంతశాస్త్రి, సాగరరావు కృష్ణారావు గారలు శ్రీ రామయ్యతో జోహార్లర్పిస్తూ ప్రసంగించారు.

హైదరాబాద్ అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ వి. వి. జెట్టి మార్చి 19 వ తేదీన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, బంగారం కంట్రోల్ ఉత్తరువు వల్ల నిరుద్యోగులైన వారల పునరావాసానికి సహాయం చేయవలసిందిగా కేంద్రాన్ని కోరనట్టు తెలియజేశారు.

ధరవరలు

మిలియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 22

నెంబరు 1 కిలోగ్రా	238 00
,, 10 గ్రా	2 35

బొంబాయి మార్కెట్

ఆముదం	173-00
వేరుశనగ	212-00
అవిసెగింజలు	84-44
నత్తగింజలు	95-95

ధాన్యం

పాత అక్కుబ్బు ధాన్యం 75 కిలో	27-00
కొత్తది	24-00
పాత యస్. కె. కె. ధాన్యం ,,	29-00
పాత 24 నెంబరు ధాన్యం ,,	33-00 34-00
కొత్తఅక్కుబ్బుధాన్యం 75 ,, లుగల	24-00
పాత అక్కుబ్బు బియ్యం 100 కిలో	57-00
పాత యస్. కె. కె. ,, 100 కిలో	62-00
పాత నెంబర్లు ,, 100 కిలో	73-00
కొత్త అక్కుబ్బు ,, 100 కిలో	48-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తది	195-00
పాతది	245-00
రాజమండ్రిలో కొత్తది	190-00
పాతది	220-00
అమలాపురంలో కొత్తది పెద్దవి	175-00
పండువి	220-00
పాలకొల్లులో కొత్తది	175-00
పాతది	280-00

హిందూపురంలో కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం

65 మంది కార్యకర్తలకు శిక్షణ

హిందూపురం, మార్చి 22— ఇటీవల ఇక్కడ జరిగిన కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి శ్రీ కల్లూరి సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. సుబ్బారావు మూడురోజుల కార్యక్రమాన్ని సమీక్షించారు. శ్రీ ఎస్. ఎ. గని ప్రార్థనతో సమావేశం ప్రారంభమైంది.

శిబిరం ముగింపు నాటికి శిక్షకుల సంఖ్య 60 నుంచి 65 కి పెరిగింది. వీరిలో ఆరుగురు గ్రామ స్థాయి కార్యకర్తలు, పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యాయులు వున్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న డాక్టర్ జె. సోమసుందరం శిక్షకులకు వీడ్కోలు సందేశ మిచ్చారు.

జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ పి. వి. కృష్ణయ్య యోగ్యతాపత్రాలు అందజేశారు. శ్రీయుతులు లేపాక్షి వెంకట నారణప్ప, వెంకటనారాయణరావు, చొప్పారు రామారావు ప్రసంగించారు. శ్రీ ఎం. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

పటమటలంకలో మహిళా శిక్షణాశిబిరం

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

విజయవాడ, మార్చి 22— గొల్లపూడి పంచాయతీ సమితి మహిళా శిక్షణ శిబిరం 16. 17. 18 తేదీలలో పటమట లంకలో జరిగింది సమితిలోని వివిధ గ్రామాలనుంచి సుమారు 80 మంది స్త్రీలు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

విజయవాడ సబ్ కలెక్టరు శ్రీ యస్. బి. గిరి శిబిరాన్ని ప్రారంభించారు. మహిళా సంక్షేమ శాఖ రీజినల్ అసిస్టెంటు డైరెక్టరు శ్రీమతి కృష్ణకుమారి యస్. రావు అధ్యక్షత వహించారు. ఆదికార, అనదికార ప్రముఖులు వివిధ విషయాలపై శిబిరంలో ప్రసంగించారు. అనదికారులలో శ్రీయుతులు గోరా, ప్రభాకర్జీ. ఆనందం, చెన్నుపాటి రామకోటయ్య. చెన్నుపాటి శేషగిరిరావు, శ్రీమతులు వి. కోటేశ్వరమ్మ. డాక్టర్ సరోజినీ రామారావు హేమలతా లవణం మొదలైనవారున్నారు.

గొల్లపూడి సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరు పూర్ణచంద్రరావు, మోటూరు సమితి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, శ్రీ వల్లూరు కేశవరావు మొదలైన వారుకూడా శిబిరంలో పాల్గొన్నారు శిబిరార్థినులకు శ్రీయుత పటమటలంక గ్రామంలో ఒకరోడ్డు వేయుటలో శ్రమదానం చేశారు యువకమండలి వారు ఈ పనిలో వారికి తోడ్పడ్డారు

శ్రీలకు అటల పోటీలు పెట్టి గెలిసిన వారికి బహుమతు లిచ్చారు. రాత్రిళ్ళు వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి వీనిలో వానిన్య నిర్యాలయం బాలబాలికలు ప్రదర్శించిన "భారతమాత" టాబ్లో రచన, సమర్పణ, సంగీతం అద్భుతంగా ఉండి ప్రసంశ లందుకుంది. డాక్టరు అద్దమాండ బహుమతి ప్రదానం చేశారు

పటమటలంక మహిళాసంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి విద్య. కార్యదర్శిని వల్లూరి బృంద నాయకత్వాన శిబిరాన్ని జయప్రదంగా నిర్వహించారు. సమితి ముఖ్య సేవిక శ్రీమతి సరస్వతి, పటమట గ్రామసేవిక శ్రీమతి జయలక్ష్మి శిబిరాన్ని జయప్రదం చేయుటలో ఎక్కువగా సహకరించారు పటమట పంచాయతీవారు మహిళాసంఘం కృషి కి అభినందిస్తూ మహిళాసంఘానికి 116 రూపాయలు విరాళ మివ్వారు.

జొన్నలగడ్డలో కుట్టు శిక్షణ కేంద్రం

శ్రీమతి కాసు శేషమ్మరెడ్డిచే ప్రారంభోత్సవం

నర్సారావుపేట మార్చి22— నర్సారావుపేట పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఇక్కడకు రెండు మైళ్ల దూరంలోగల జొన్నలగడ్డలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని 16వ తేదీన శ్రీమతి కాసు శేషమ్మరెడ్డి ప్రారంభించారు

డిప్యూటీ కలెక్టర్ సతీష్జీ శ్రీమతి పాపిశెట్టి నారాయణరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీమతులు శంకరమ్మ, టి. రాజేశ్వరమ్మ, సుశీల, కుమారి కృష్ణమ్మ, పి. వి. రమణారెడ్డి ప్రసంగించారు.

ఈ సందర్భంలో వినోద ప్రదర్శనలు, ఆటల పోటీలు నిర్వహించడ్డాయి. శ్రీమతి శేషమ్మరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

ఈ శిక్షణ కేంద్రం స్థాపనలో శ్రీమతులు అనమాయమ్మ, సుబ్బాయమ్మ గారలు కృషి చేశారు.

ఉత్తమ పంచాయతీగా చిట్యాల ఎన్నిక

నల్గొండ, మార్చి 22 — నార్కట్‌పల్లి బ్లాకులో చిట్యాలను ఉత్తమ పంచాయతీగా పభుత్వం ప్రకటించినట్లు తెలుస్తున్నది

ఈ గ్రామంలో ఒక పశువైద్యశాల ఏర్పాటుకు కృషి జరగుతున్నట్టు పంచాయతీ అధ్యక్షులు శ్రీ యిమ్మడి నరసయ్య తెలియజేశారు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యనారాయణరావు తెనాలి ఆయుర్వేద పశువైద్య శిక్షణాలకు వచ్చినప్పటి దృశ్యం. కుడినుంచి ఎడమకు శ్రీ కవిరాజ మోహన్, డాక్టర్ రాఘవరావు, డాక్టర్ బసవేశ్వరరావు, డాక్టర్ సూర్యనారాయణరావు, ప్రిన్సిపాల్ శ్రీ యేజళ్ళ రామకృష్ణ, డాక్టర్ నాతాని సుబ్బారావు

చింతలమోరిలో కొత్త వంతెన

శ్రీ తోట రామస్వామిచే ప్రారంభోత్సవం

కాకినాడ, మార్చి 22—రాజోలుతాలూకా చింతలమోరిలో 'మున్నర్తివంతెన'కు ఇటీవల జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు. రాజోలు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మంగిన గోపాలం వంతెన నిర్మాణాన్ని వివరించి దానికి శ్రీ ముప్పర్తి వెంకటరత్నం పేరు పెట్టడానికి కృషి చేసినవారిని అభినందించారు

జాతీయ రక్షణ నిధి సేకరణలో జిల్లాలో ఎక్కువ మొత్తం సేకరించినందుకు శ్రీ గోపాలంను శ్రీ రామస్వామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ్. కె. పేపా అభినందించారు

పంచాయతీరాజ్ ఏజియానికి శ్రీ రామస్వామి, కలెక్టర్ చేస్తున్న కృషిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు (ఎం. ఎల్. సి) ప్రస్తుతించారు

శ్రీ మంగిన గోపాలం వందన సమర్పణ చేశారు.

గ్రామ పరపతి సంఘాలు

హైదరాబాద్, మార్చి 22-విశాఖపట్నం, శ్రీకాకుళం, కావలి, గుంటూరు, నరసరావుపేట, అమలాపురం, నల్లగొండ (ఉత్తరం) నిజామాబాద్ (తూర్పు), మహబూబ్‌నగర్ (ఉత్తరం), నంగారెడ్డి, కరీంనగర్ (ఉత్తరం) డిప్యూటీ రిజిస్ట్రార్ సర్కిల్స్‌లోని గ్రామ పరపతి సంఘాల అనామత్ అప్పుల నిధుల్ల కింద గ్రాంట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

1962-63 లో ఈ గ్రాంట్ల మొత్తం 2,17,975 01 రూపాయలు.

జాతీయ రక్షణ నిధికి ఆంధ్ర ప్రజ కానుకలు

హైదరాబాద్, మార్చి 22 — పి బనరి నెలలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులు రక్షణ నిధికి విరాళ మిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక శాఖ వారు 396 రూపాయలు, విశాఖపట్నం జిల్లా ట్రెజరీ కార్యాలయంవారు 113 రూపాయలు, వరంగల్ జిల్లా పోలీసుశాఖ వారు 926 రూపాయల 48 నయాపైసలు, కడుకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం 32 రూపాయలు, మెదక్ అసిస్టెంట్ రేడియో ఇంజనీర్ కార్యాలయం వారు 24 రూపాయలు, నిజామాబాద్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ఆధీనంలో వున్న ఉద్యోగులు రెండు వందల రూపాయలు సమర్పించారు.

ముఖ్యమంత్రి కార్యాలయానికి మార్చి 18 వ తేదీనాటికి 1,43,993 రూపాయల 35 నయాపైసల నగదు, 25 లక్షల 183 రూపాయల 97 నయాపైసలు చెక్కుల రూపంలోను విరాళాలు అందాయి.

కరీంనగర్ వాణిజ్య, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు కార్యాలయంవారు 115 రూపాయలు, నిజామాబాద్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంవారు 252 రూపాయలు, మెదక్ జిల్లా పోలీసుశాఖ 421 రూపాయల 25 నయాపైసలు. ఏలూరు టుబాకో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కార్యాలయంవారు 337 రూపాయలు, గిరిజన్ గవర్నమెంట్ ఆర్ట్సుకాలేజి (నిజామాబాద్) వారు ఇంతవరకు 16 053 రూపాయల 74నయాపైసలు సమర్పించారు.

కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ వారు 1307 రూపాయల 13 నయాపైసలు, అనకాపల్లి షుగర్ కేన్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వారు 38 రూపాయలు సమర్పించారు

నెల్లూరులోని ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రివారు 1095 రూపాయల 78 నయాపైసలు, నాగార్జునసాగర్ డామ్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వారు సేకరించినది 5174 రూపాయల 14 నయాపైసలు, ఆదోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వారు 15 రూపాయలు సమర్పించారు.

కర్నూలు, ఆదోని, నంద్యాల అగ్రిమామక కేంద్రాలవారు 105 రూపాయల 28 నయాపైసలు, వరంగల్ జిల్లా ట్రెజరీ కార్యాలయం వారు 97 రూపాయలు. విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ 1116 రూపాయలు, కాకినాడ యల్. ఎస్. అకౌంట్స్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంవారు ఎనిమిది రూపాయలు సమర్పించారు.

తూర్పు గోదావరి జిల్లా రెవిన్యూ శాఖ ఇంతవరకు 8987 రూపాయల 83 నయాపైసలు సమర్పించారు.

స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ వొకేషనల్ గైడెన్స్ (హైదరాబాద్) 82 రూపాయల 37 నయాపైసలు. అనంతరాజుపేటలోని ప్రభుత్వ ఫ్రూట్ ప్రిజర్వేషన్ ఫ్యాక్టరీ 15 రూపాయల 95 నయాపైసలు.

హైవేస్ డివిజనల్ ఇంజనీర్ (తిరువల్లి) కార్యాలయం 75 రూపాయలు, మెకానికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ (హైదరాబాద్) 69 రూపాయలు, శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ శాఖ 1814 రూపాయల 58 నయాపైసలు, నెల్లూరు అసిస్టెంట్ రైస్ స్పెషలిస్టు కార్యాలయం ఇంతవరకు 98 రూపాయలు సమర్పించారు.

మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయాధికారి 103 రూపాయలు, ఏలూరు లేబర్ ఆఫీసర్ కార్యాలయం పది రూపాయలు. నంద్యాల కాటన్ రిసెర్చ్ స్టేషన్ 66 రూపాయలు, పశ్చిమ గోదావరి జిల్లా రెవిన్యూ శాఖ 678 రూపాయల 55 నయాపైసలు, విజయవాడ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కార్యాలయం 30 రూపాయలు, నెల్లూరు జిల్లా సబ్‌రిజిస్ట్రార్ పోలీసు కార్యాలయాలు 33 రూపాయలు, హైవేస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం (ఏలూరు) సేకరించినది 1240 రూపాయల 88 నయాపైసలు, కర్నూలు రిజిస్ట్రేషన్ శాఖ 44 రూపాయల 50 నయాపైసలు, రంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 22 రూపాయల 50 నయాపైసలు. నరసరావుపేటలోని వైట్ లిండెర్ కాటన్ స్కీమ్ సిబ్బంది 26 రూపాయలు సమర్పించారు.

రాజమండ్రి హైవేస్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం 172 రూపాయల 79 నయాపైసలు, నిజామాబాద్ అసిస్టెంట్ రేడియో ఇంజనీర్ కార్యాలయం 42 రూపాయలు, తూర్పు గోదావరి జిల్లా పోలీసుశాఖ వారు 1090 రూపాయలు విరాళ మివ్వారు.

వివాహ మహోత్సవం

చీరాల, మార్చి 22—చీరాల మునిసిపల్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ చేనేత పారిశ్రామికులు శ్రీ అన్నదాత నాగేంద్రుడు, వారి కనిష్ఠపుత్రుడు కోటేశ్వరరావు గారల పుత్రికలను చి. సౌ. గృహలక్ష్మి, చి. సౌ. వెంకట ఆదిశేషమ్మలను, చి॥ మోహనరావు, చి॥ యస్ రామయ్య గారలకు ఇచ్చి ఇటీవల వారి స్వగృహంలో వివాహం జరిపించారు.

వివాహానికు పట్టణ పురప్రముఖులందరూ హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి, మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ సందా నారాయణప్ప, శ్రీ ప్రగడ కోటయ్య గారలు శుభాకాంక్షలు పంపారు. ఆనవతిలో డాక్టరుగా వున్న శ్రీ రామయ్య తేనీటివిందు చేశారు.

పల్లెలు : బస్తీలు

ఏలూరు : స్థానిక సి. ఆర్. రెడ్డి కళాశాల ఎంప్లాయీస్ యూనియన్ నవమ వార్షికోత్సవం ఇటీవల శ్రీ హనుమాన్ శెట్టి రామారావు అధ్యక్షతన జరిగింది నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ హనుమాన్ శెట్టి రామారావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఆర్. అప్పారావు. ఎస్. ఎస్ ఆర్ ఎన్. ఎస్. అయ్యంగార్లు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ లోవ ధర్మారావు, కోశాధికారిగా శ్రీ అబ్దుల్ రహిమాన్ బేగ్, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు వి. హనుమంతరావు. జి. వెంకటేశ్వరరావు. సలహాదారుగా శ్రీ కోమరు నాగభూషణరావు. మరికొంతమందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకున్నారు, కళాశాలలో పనిచేస్తున్న అటెండర్లకు, బంట్రోతులకు జి. వో. ఎం. ఎస్. నెం. 426 ప్రకారం పే స్కేల్సు అమలు జరపవలసిందిగా కోరారు. సంవత్సరానికి ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వవలసిందిగా పాలక వర్గాన్ని అభ్యర్థిస్తూ మరో తీర్మానం చేశారు.

హిందూపురం : స్థానిక భూమితనఖా బ్యాంకి అదనపు గదులకు సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి చంద్రశేఖరం ఇటీవల శంకుస్థాపన చేశారు శ్రీ కె. అశ్వత్థనారాయణ శాస్త్రులు కార్యక్రమాన్ని వేదోక్తంగా జరిపారు. శ్రీ లేపాక్షి వెంకటనారాయప్ప స్వాగతం చెప్పారు ఈ సందర్భంగా శ్రీ తంగ్రశేఖరం బ్యాంకి తొలి అధ్యక్షులు (శ్రీ మానేపల్లి నారాయణరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు శ్రీయుతులు టి జయకీర్తి గౌరా శ్రీరామయ్య. కల్లూ సుబ్బారావు హరి సర్వోత్తమరావు అర్కనారాయణప్ప, ఎం ఆర్. ఏ కాంబరం మొదలగువారు కూడా పాల్గొన్నారు,

నల్గొండ : స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ శ్రీ కె. వి. సుబ్బారావు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి టి నాగలక్ష్మి వార్షిక నివేదిక సమర్పించారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. వెంకట నారాయణ బహుమతి ప్రదానం చేశారు.

బూర్గంపాడు : ఖమ్మం జిల్లా, బూర్గంపాడు గోదావరి రేవుపాట ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ తోటకూర వెంకటప్పయ్య వి. డి. వో. శ్రీ వెంకట్రామయ్య. తాలూకా ఆఫీసర్ శ్రీ కన్నయ్య నాయుడు గారల ఆధ్వర్యంలో జరిగింది శ్రీ జకలంమోతి వీరయ్య రు 31,100 లకు పాడారు. ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి రేవును వారి స్వాధీనం చేస్తారు. భద్రాచలం రేవును రు 22,600 లకు పాడారు.

భీమవరం : శివగంగ ఆశ్రమవాసులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ సుబ్రహ్మణ్య భారతీస్వాములవారి యాజమాన్యాన రెండవ తేదీన యిక్కడ ప్రారంభించిన నవ చండీయాగ సహిత మహా రుద్రయాగం 11 వ తేదీతో సమాప్తమైనది. బుధవారం జరిగిన "పూర్ణాహుతి" అతి వైభవంగా జరిగింది సుమారు యెనిమిదివేల మందికి అన్నప్రదానం చేయబడింది యాగనిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీ భూపతిరాజు రామకృష్ణరాజు, కార్యదర్శులు శ్రీ నిమ్మగడ్డ రాఘవేంద్రరావు శ్రీ పొన్నా సత్యనారాయణ గారలు భక్తులను ప్రకటించారు,

విద్యుచ్ఛక్తి శాఖలో రిట్రెంచిమెంటు

నెల్లూరు విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

నెల్లూరు, మార్చి 22—

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం నెల్లూరు శాఖ అధ్యక్షుడు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నెల్లూరు థర్మల్ స్టేషన్‌లో పనిచేస్తున్న 62 మంది కార్మికులను, విజయవాడలో 128 మంగిని, విశాఖపట్నం పవర్ హౌస్‌లో 68 మంది రిట్రెంచిమెంటు పదవులను రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ తలపెట్టిందని తెలుస్తున్నది.

"ఇప్పటికే నెల్లూరు కేంద్రంలో కార్మికుల సంఖ్యను 75 వరకు తగ్గించారు.

"ఇప్పుడు మళ్ళీ 58 పదవులను రద్దు చేయాలని తలపెట్టిన వార్త కార్మికులను, చిన్న స్థాయి అధికారులను దిగ్భ్రాంతి కలిగించింది.

"ప్రస్తుతం వున్న పవర్ స్టేషన్‌లో 22 మంది కార్మికులతో నిర్వహించడం కష్టతరమైన విషయం అంతేకాక ఈ రిట్రెంచిమెంట్‌వల్ల కార్మికులు కూడా చాల బాధపడతారు.

"అందువల్ల దీనిని అమలుజరపడానికి ముందు, ఈ సమస్యలను గురించి కూలంకషంగా పరిశీలించడానికి ఒక స్పెషల్ ఆఫీసరును నియమించాలి. ఈ లోగా పారిశ్రామిక శాంతి, విద్యుచ్ఛక్తి శాఖ నిర్వహణ శేయస్సు దృష్ట్యా నెల్లూరు థర్మల్ స్టేషన్‌లోని 52 మంది కార్మికులను తొలగించకుండా వారిని పదవులలో వుంచే ఏర్పాట్లు చేయాలి."

శ్రీరామనవమి సందర్భంలో యాత్రికులకు హెచ్చరిక

ఖమ్మం, మార్చి 22—ఈ నెల 26 వ తేదీ నుంచి ఏప్రిల్ ఎనిమిదవ తేదీ వరకు జరుగనున్న శ్రీ రామనవమి ఉత్సవాలకు భద్రాచలం వెళ్ళే యాత్రికులు కిలారి, మళాంచి సోకకుండా వుండడానికి భద్రాచలం సమీపంలో వున్న ప్రతి అనుపత్రికోను ఉచితంగా టీకాలు వేయించుకొనాలని, భద్రాచలంలో కూడా టీకాలువేయడానికి తగు ఏర్పాట్లు చేయబడ్డాయని ఖమ్మం ఏ జె స్సీ జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ ఎం అనసూయల్లు నయీడు తెలియజేస్తున్నారు.

ఆకాశవాణి

ఆదివారం, మార్చి 24

(శక 1885 చైత్ర 3)

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషాలు, 7-20 సంగీత శిక్షణ, 7-30 ఆమరవాణి 7 45 త్యాగరాజ కృతి సమన్వయం: ఎమ్ ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ. 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గీతాలు. 8-30 పాలవెల్లి. మ॥ 12-30 సినిమా పెన్షన్: సితార్. 1-00 రంగవల్లి: స్త్రీల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే). 1-50 తెలుగులో వార్తలు. 3-00 హైదరాబాద్ పలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 పెనుగంచిప్రోలు పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 8-00 రాజీ దుదుమేసి: సంగీత రూపకం-రతన: అరుణశ్రీ. 8-30 భారతదేశ ఉత్సవోత్సవం (ఢిల్లీనుంచి రిలే). 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 ప్రస్తుత విశేషాలు (ఢిల్లీనుంచి రిలే). 9-45 లలిత సంగీతం: ఎం. వి. నాగరాజు. 10-10 పిండిమూరి లక్ష్మి. 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, సమాచార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ - కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 భక్తిరంజని. 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ, 7-30 ఆమరవాణి (విజయవాడనుంచి రిలే). 7-45 సి. ఎస్. రామలింగం: సితార్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు. మ॥ 12-30 చిత్రజగత్. 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1-50 తెలుగులో వార్తలు, 2-00 ప్రాదేశిక సంగీత సంగీత్ 2-20 బాలవినోదం, 3-00 సప్తగిరి యుగేయుగే: నాటిక-రతన: వి సహజానంద. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి, 7-00 తెలుగులో వార్తలు, 7-30 హైదరాబాద్ పలె, 8-00 చిత్రసీమ 8-30 విజయవాడ పలె, 8-40 సి. ఎస్. రామలింగం సితార్, 8-55 నేటి విశేషాలు 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 విజయవాడ పలె, 9-45 సుగమ సంగీత్, 10-00 సి. ఎస్ రామలింగం: సితార్, 10-30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ. (3,350 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె, 8-00 హైదరాబాద్ ఎ పలె. 9-30 జయలక్ష్మి సంతానం - వి కుప్పుస్వామి: వయొలిన్, పుచ్చా సుబ్బారావు: మృదంగం. మ॥ 12-30 హైదరాబాద్ ఎ పలె. 2-10 శాస్త్రీయ సంగీతం: శెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, 2-20 హైదరాబాద్ ఎ పలె. సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం, ప్రకటనలు. వాతావరణం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 వాద్యబృందం: నిలయ విద్వాంసులు, 8-00 హైదరాబాద్ ఎ పలె. 9 30 హైదరాబాద్ ఎ పలె 10-00 సంగీతామృతం- అల్తూర్ సోదరులు - వి. సుందరేశన్: వయొలిన్, టి. కె మూర్తి: మృదంగం. డి స్వామినాథపిళ్ళై: కంజీరా, 10-30 హైదరాబాద్ ఎ పలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ. (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం. 7-05 వాద్య సంగీతం, 7-35 వయొలిన్ మృదంగం: నిలయవిద్వాంసులు. 8-00 మధుర గీతం 8-15 ఎమ్. డి. రామనాథన్. మ॥ 12 30 కీర్తనమాల. 1 00 హిందూస్థానీ సంగీతం-పద్మావతి గోఖలే: ఖయాల్, 1-30 గానమంజరి. 1-50 గీతమంజరి. 2-10 వీణ, వయొలిన్: నిలయ విద్వాంసులు. 2-30 ఆర్. వేదవల్లి. 3 00 ఏకలవ్య: నాటిక. సా॥ 5-30 ధర్మాబాబ్ వైద్యనాథన్. 6-00 వాద్య సంగీతం, 7-30

విశదల పంచాయతీ అధ్యక్షునిపై ఛార్జి షీటు దాఖలు

గుంటూరు తాలూకా మేజిస్ట్రేటు కోర్టులో

గుంటూరు, మార్చి 22—అధికారిక విధి నిర్వహణకు అంతరాయం కలిగించారనే నేరంక్రింద గుంటూరు తాలూకా పోలీసులు భారత శిక్షా స్మృతిలోని 353, 392 109 సెక్షన్ల క్రింద విశదల పంచాయతీ బోర్డు అధ్యక్షుడు వల్లూరు పట్టాభిరామయ్య, గోగినేని కోటేశ్వరరావు వాలవర్గ జోసెఫ్ లపై ఛార్జీ షీటు దాఖలుచేశారు.

విశదలలో మార్చి 2 వ తేదీన కో-ఆపరేటివ్ సొసైటీ ప్రారంభించి, ఎన్నికలు నిర్వహించడానికి వచ్చిన సహకార శాఖ ఉద్యోగులపై ముద్దాయిలు దౌర్జన్యం జరిపి, రికార్డు వల్లుకపోయారని ఛార్జీ షీటులో పేర్కొన్నారు.

అధికారుల నుంచి రిపోర్టు అందిన వెంటనే పోలీసులు ముద్దాయిలను అరెస్టు చేశారు. తాలూకా మేజిస్ట్రేటు ముందు ఛార్జి షీటు దాఖలు చేశారు.

దివిసీమలో ఏటి కట్ట నిర్మాణం

రాష్ట్రప్రభుత్వంచే 10.37 లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, మార్చి 22—

కృష్ణా జిల్లా దివిసీమలో మోపిదేవి వార్పునుంచి ఆయోధ్య వరకు కృష్ణానదికి కరకట్ట వేయడానికి, 2300 ఎకరాల భూమిని కొత్తగా సాగుచేయడానికి కాలువలు త్రవ్వడానికి పది లక్షల 37 వేల రూపాయలను ప్రభుత్వం కేటాయించినట్టు, పని ప్రారంభించవలసిందిగా ఉత్తర్వులు జారీచేసినట్టు తెలుస్తున్నది.

మోపిదేవివార్పునుంచి అయోధ్య వరకు ఈ నాలుగు మైళ్ళ మూడు ఫర్లాంగులు కృష్ణకు కరకట్టవేసి, నాగాయలంక, పోలుకోళ్ళలంక, పడిమిలంక, మెరకనపల్లిలంక, మోపిదేవిలంక, కోసూరువారిపాలెం ఉత్తర దివిపోలలంక, మేళ్ళపుత్రిలంక మొదలగు గ్రామాలలో పదివేల మంది ప్రజలు ప్రతి సంవత్సరం వరదలవల్ల కష్టనష్టాలకు గురికాకుండా చూడాలని ఎ. ఐ. సి. సి. సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు 1956 నుంచి ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు.

వరదల కాలంలో దివిసీమలో వరదల నివారణాన్ని 1956 లో అప్పటి ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, 1958 లో ఇరిగేషన్ మంత్రి శ్రీ బె. వి. నరసింగరావు, 1960 లో పి. డబ్ల్యు. శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, 1961 లో ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గారలు స్వయంగా చూశారు.

ఈ సమస్య అప్పటినుంచి పరిశీలనలో వున్నది.

పరిశీలనానంతరం రాష్ట్ర ప్రభుత్వం 4 మైళ్ళ మూడు ఫర్లాంగులు కట్టవేసి వరదను నిరోధించడానికి, ఆ ప్రాంతంలో 2,300 ఎకరాల భూమిని కొత్తగా సాగుచేయడానికి కొత్త కాల్వల త్రవ్వకానికి పది లక్షల 37 వేల రూపాయలు కేటాయించినట్టు, పని ప్రారంభించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలుస్తున్నది.

పది లక్షలతో దివిసీమ సముద్రపు కరకట్ట, 8 లక్షలతో ఎదురుమొండి పంపింగ్ స్కీమ్ లోగడనే ఆమోదించబడ్డాయి.

సముద్రపు కట్ట పని పూర్తి అయింది. పంపింగ్ స్కీమ్ పని ప్రారంభించబడి చురుకుగా సాగుతున్నది.

ఈ ప్రాంతానికి 20 వేల ఎకరాల అదనపు సాగుకు కోన అభివృద్ధి పథకం అమలు జరుగవలసి వున్నది.

పాఠశాలలు పనిచేసే వేళలలో మార్పు

ప్రభుత్వం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22 — వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల వేళలను మార్చే విషయం విద్యా శాఖ పరిశీలనలో వున్నట్టు తెలుస్తున్నది.

పాఠశాలలు పనిచేసే వేళలను ఉదయం 9 00 గంటలనుంచి సాయంత్రం 3-00 గంటలుగా నిర్ణయిస్తారని తెలుస్తున్నది. మధ్యాహ్నం ఒక గంట విశ్రాంతి వుంటుంది.

పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వేళలు ఒకే విధంగా వుండం మూలంగా నగరాలలోను, పట్టణాలలోను విపరీతమయిన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతున్నదని, విద్యార్థులు, ఉపాధ్యాయులు రవాణా సౌకర్యాల కొరతవల్ల సక్రమంగా వేళకు పాఠశాలలకు హాజరు కావడం లేదని ఈ మార్పును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఢిల్లీలో పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతాయి.

రాజమండ్రి పేపర్ మిల్స్ మురికినీటి సమస్య

గోదావరి నదిలోకి మళ్లించే విషయమై పరిశీలిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

రాజమండ్రి పేపర్ మిల్స్‌నుంచి వచ్చే మురికినీటిని గోదావరి నదిలో వదలడానికి నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ఒక పథకం రూపొందించినట్టు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ఈ పథకం ప్రకారం పేపర్ మిల్స్ నుంచి ధవళేశ్వరం అనికట్ట దిగువ భాగానికి ఎడమవైపు పొడవు పైపు లైన్ వేస్తారని ఈ పైపుద్వారా పేపరు మిల్స్ మురికినీరు గోదావరి నదిలో కలుపడం జరుగుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

మరొక ప్రత్యామ్నాయ పథకాన్ని కూడా సిద్ధపరచారని ఆయన తెలిపారు. ఈ పథకానికి 75 వేల రూపాయల వ్యయమవుతుందని, ఒక మైలు పొడవు పైపు లైను మాత్రమే వేయడానికి ఈ పథకం ఉద్దేశించినదని ఆయన తెలియజేశారు.

ఈ మురికినీరు ప్రజారోగ్యానికి ప్రమాదకారి కాదని, అయితే ఇది ప్రజలకు ఎంతో చికాకు కలుగ జేస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు

ఈ రెండు పథకాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, త్వరలోనే ఒక నిర్ణయం గైకొంటుందని ముఖ్యమంత్రి తెలిపారు

మురికినీరు రాజమండ్రి పురవీధులలోనికి వస్తున్నదని, అందువల్ల ప్రజలకు ఎంతో అసౌకర్యంగా వుంటున్నదని సభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ మురికినీరు పురవీధులలో రాకుండా నివారించడానికి సత్వర చర్యలు గైకొనాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేయగలమని హామీనిచ్చారు.

మరి కొన్ని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ, మురికినీటి గోదావరి నదిలో విడుదల చేయడానికి రూపొందించిన పథకాలలో తక్కువ వ్యయం పథకాన్ని చేపట్టాలనే సమస్య తలెత్తదని ఆయన అన్నారు.

నాలుగు లక్షల రూపాయల వ్యయం కాగల పథకమే అధిక ప్రయోజనకరమైనదని భావిస్తే, వ్యయ పరిమితితో నిమిత్తం లేకుండా దానినే అమలు పరచగలమని ముఖ్యమంత్రి హామీ నిచ్చారు.

శ్రీ ఎం. సుబ్బారావు అడిగిన ప్రశ్నపై ముఖ్యమంత్రి ఈ వివరాలను తెలిపారు.

"గుల్జారీ కమిషన్ నివేదిక నిరసిస్తూ సభలు జరపండి"

శ్రీ టి. అమృతరావు విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 22— ఆంధ్రప్రదేశ్ అంతటా మార్చి 26వ తేదీన దుకాణాలు, సంస్థలు మూసివేసి ఊరేగింపులు, సభలు జరిపి గుల్జారీ కమిషన్ నివేదికను తిరస్కరించేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ తీర్మానాలు చేయాలని గుంటూరు గాంధీమిషన్ అధ్యక్షుడు శ్రీ టి. అమృతరావు ఒక పత్రికా ప్రకటన చేశారు. ఒక కొత్త కమిషన్ నియమించాలని కోరాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీశైలం, పోచంపాడు, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణాలకు కేంద్రప్రభుత్వం వెంటనే అనుమతి యివ్వనట్లయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రజలు ఒత్తిడి చేయాలని శ్రీ అమృతరావు విజ్ఞప్తిచేశారు

రాష్ట్రప్రభుత్వం మోటార్ బండ్ల సంఖ్య 3,163

రోజుకు సగటున 39 వేల వ్యయం

హైదరాబాద్, మార్చి 21— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 3 163 మోటారు బండ్లు కలవు ఈ సంఖ్యలో రోడ్డు రవాణా సంస్థకు చెందిన మోటారు బండ్లు చేరలేదు.

ఈ బండ్లపై 1961—62 సంవత్సరంలో పెట్రోల్, ఆయిల్ ఖర్చులతోసహా మరమ్మతులకు, నిర్వహణకు 1 34,78 842—99 రూపాయల సొమ్ము ఖర్చయింది. అంటే రోజుకు సగటున దాదాపు 39,000 రూపాయల సొమ్ము ఖర్చు అవుతున్నదన్నమాట.

ఈ విషయాన్ని మొన్న అసెంబ్లీలో శ్రీ ఇ. అయ్యపు రెడ్డి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే గ్యారంటీ యివ్వబడిన డిబెంచర్లు

ది ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ లిమిటెడ్,

పో. బా. నెం. 257, హైదరాబాద్, ఏ. పి.

టెలిగ్రామ్స్ ''ANMOR BANK'' టెలిఫోన్ : 34939

అధ్యక్షుడు శ్రీ కాను వెంకటరెడ్డి, ఎం. పి.

చెల్లించిన మూలధనం మరియు నిధులు : రు. 150.79 లక్షలు

XIX క్రమంలో డిబెంచర్లు

శ్రేణి	వడ్డీ రేటు	గడువు	మొత్తం	జారీచేయు ధర
1 వ శ్రేణి	4 50%	8 సం॥	రు. 80 లక్షలు	99
2 వ శ్రేణి	4 75%	15 సం॥	రు 120 లక్షలు	99

చందాలు నిన్న 21 3-63 నుంచి తెరవబడి, 30-3-63 తేదీగాని సీరీలు మొత్తంచే సమయం ఈ లోపల నోటీసు లేకుండగాని ముగింపబడును.

డిబెంచర్లు ఇవి

1 అసలు సొమ్ము వడ్డీతో సహా సంపూర్తిగాను, ఎట్టి వరతులు లేకుండా తిరిగి చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే గ్యారంటీ యివ్వబడినది.

2 వారు బీమా మరియు బ్యాంకింగ్ కంపెనీల చట్టాల క్రింద ట్రస్టీ సెక్యూరిటీలు, అప్రూవ్డ్ సెక్యూరిటీలు

3 మూలస్థానంలో ఇన్‌కంటాక్సు మినహాయింపబడదు.

4 ఈ డిబెంచరు బదిలీ చేస్తే స్టాంపు డ్యూటీ మినహాయింపు గలదు.

5 ఈ డిబెంచర్లు తిరిగిచెల్లించడానికి బ్యాంకువారు వీరికి గవర్నమెంటుచేస్తున్నారు

పూర్తి మొత్తాన్ని దరఖాస్తుతో పాటు డ్రాఫ్టు లేదా చెక్కురూపంలో హైదరాబాద్, విజయవాడ మద్రాస్, లేక బొంబాయిలోని ఏ బ్యాంకులోనైనా చెల్లించవచ్చును ఇతర వివరములు, దరఖాస్తు ఫారములు కార్యదర్శి నుంచి గాని, ఏ బ్యాంకర్ నుంచైనాగాని, లేదా బ్రోకర్ నుంచిగాని పొందవచ్చును.

ఎం. దత్తాత్రేయులు, కార్యదర్శి.

పంచాయతీ సమితి ఆఫీసు, ఆకివీడు, ప॥గో॥ జిల్లా.

చిట్ టెండర్ నోటీస్ 30/59 తి॥ 12-3.63

ఈ దిగువ నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు 4-4-1963 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు ఆకివీడు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరువారిచేత తీసుకొనబడును. పనరు టెండర్లు అదేరోజున సాయంత్రం 4-15 గంటలకు తెరవబడును.

టెండరు చేయదలచిన వారలకు టెండరు షెడ్యూలు 28-3-63 నుంచి 30-3-63 వరకు ఆఫీసు పనిచేయు కాలమున పని కెదురుగా 4 వ కాలములో నమోదు చేసిన ఐరీదు "ఆకివీడు పంచాయతీ సమితి ఫండ్సు"కు జమకట్టిన ప్రైజరీ చలానాతోసహా దరఖాస్తు పెట్టిన వారలకు యివ్వబడును ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. ఈ కంట్రాక్టు వర్తితి లంపసమ్ వర్తితి అయివున్నది.

ఏ విధమైన కారణము తెలియజేయకుండగనే ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని రద్దుచేయు అధికారము బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుగారికి కలదు.

టెండరుదార్లు తమ రేట్లు నయాపైసల లెక్కలలోను, అంకెలలోను, అక్షరముల లోనుకూడా వ్రాయవలెను.

క్ర. నెం.	పనిపేరు	కంట్రాక్టు టెండరు ప్రథమ పని పూర్తి వర్తితి షెడ్యూలు ధరావతు చేయు ఐరీదు సొమ్ము కాలము
1.	ఆకివీడు పంచాయతీ సమితి ఆఫీసు భవన నిర్మాణము	పన్నెండు నెలలు 1500 మాసములు

ఆకివీడు, 12-3-63. } (సం) ఎ. ఆర్. కె. సూర్యనారాయణ, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

శ్రీకాకుళం జిల్లా ఉద్యోగసలహాసంఘం

జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా పునర్నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా శ్రీకాకుళం జిల్లా ఉద్యోగ సలహా సంఘాన్ని పునర్వ్యవస్థీకరించారు.

ఈ ఉద్యోగ సలహా సంఘం రెండు సంవత్సరాలపాటు పనిచేస్తుంది. ఉద్యోగ సలహా సంఘంలో ఈ క్రింది సభ్యులను కూడా నియమించారు.

అమదాలవలస సహకార పండదార ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్, గురునాథ్ అండ్ అప్పారావు కంపెనీ ప్రతినిధి, (యజమానుల తరపున) శ్రీ కొమర శంకర నారాయణ, శ్రీ యన్. కొండలరావు (కార్మికుల ప్రతినిధులు) జిల్లా పరిషత్తు చైర్మన్, శ్రీకాకుళం పురపాలక సంఘాధ్యక్షుడు. పభుత్వ కళాశాల అధ్యాపకులు శ్రీ పి రాజారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, అఖిల భారత హోండ్‌లూమ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ కాశిన సనవరాజు, కాసనసభ్యుడు శ్రీ కె. పున్నయ్య, శ్రీ బి కె శాస్త్రి (గిల్డ్ సర్వీసు) శ్రీ ఎం. వి. రెడ్డి వంతులు (రెడ్‌క్రాస్) పి.డబ్ల్యు.డి హైవేస్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, జిల్లా విద్యాశాఖాధికారి, ప్రాంతీయ రవాణా శాఖాధికారి సభ్యులుగాను, జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి ఎక్స్ అఫీషియో కార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

గుంటూరులో మిర్చి, వేరుశెనగ వ్యాపారం

జిల్లాలో 25 చోట్ల మార్కెట్ కేంద్రాల స్థాపనకు కమిటీకి అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

వేరుశనగ, మిర్చి, క్రయవిక్రయాలు నిర్వహించడాని జిల్లాలో 25 చోట్ల మార్కెట్టు యార్డులను నెలకొల్పడానికి గుంటూరు మార్కెట్టు కమిటీకి అనుమతి లభించినది.

ఈ క్రింది ప్రదేశాలలో మార్కెట్టు యార్డులను ఏర్పాటు చేస్తారు:

మంగళగిరి, క్రోసూరు, పిరంగిపురం, నోపురం, మాచెర్ల, దాచేపల్లి, వినుకొండ సంతమాగులూరు, మార్టూరు, అద్దంకి, ఉప్పుగూడూరు, మంతినవారిపాలెం, ఇంకొల్లు రావినూతలు, కూచినపూడి, గుంటూరు, పత్తెనపల్లి, పిడుగురాళ్ళ, వర్సరావుపేట, చిలకలూరిపేట, ఒంగోలు, అమరావతి రెండుచింతల, దుగ్గిరాల, తెనాలి.

దుర్భిక్ష ప్రాంతాలలో శిస్తు బకాయిల వసూళ్ళ రద్దు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 22— దుర్భిక్ష ప్రాంతాలలో భూమిశిస్తు బకాయిల వసూళ్ళను రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో సర్ఛార్జి బకాయిల వసూళ్ళను సులభమైన వాయిదాల పద్ధతిలో జరిపించాలని కూడా ఆయన సూచించారు.

రామన్నపేట సమితి అధ్యక్షుని ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయానికి కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నల్గొండ, మార్చి 22 — రామన్నపేట పంచాయతీ సమితికి ఏప్రిల్ 5 వ తేదీకోగా ఎన్నికలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించింది కనుక అధ్యక్ష స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి నియామకం విషయంలో ప్రణాళికా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సమితి కాంగ్రెసు సభ్యులను విడివిడిగా కలుసుకొని అభిప్రాయాలను సేకరించినట్టు తెలుస్తున్నది.

సమితి అధ్యక్ష స్థానానికి పోటీ చేయడానికి శ్రీయుతులు రామలింగారెడ్డి, డి. నరసింహారెడ్డి గారలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ సమితిలో కాంగ్రెసుకోసే రెండు ముఠాలున్నాయి తప్ప కమ్యూనిస్టులకు ఎంతమాత్రం మెజారిటీ లేదు.

హైదరాబాద్‌లో లైబ్రేరియన్‌షిప్ సర్టిఫికెట్ కోర్సు

దరఖాస్తులు పంపడానికి గడువు మార్చి 30వ తేదీ

హైదరాబాద్, మార్చి22— లైబ్రేరియన్‌షిప్‌లో మూడు మాసాల సర్టిఫికెట్ కోర్సు ఏ ప్రిల్ ఒకటవ తేదీనుంచి యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీలో ప్రారంభమవుతుందని ఉస్మానియా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఒక పత్రికా ప్రకటన చేశారు

అభ్యర్థులు హైదరాబాద్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డువారి మెట్రిక్యులేషన్ పరీక్షగాని, దానికి సమానంగా గుర్తింపబడిన పరీక్షలోగాని ఉత్తీర్ణులై ఉండాలి.

నిర్ణీతమైన దరఖాస్తు పత్రాలను మార్చి 30 వ తేదీవరకు స్వీకరిస్తారు. దరఖాస్తు పత్రాలు 25 నయాపైసలు చెల్లించి ఉస్మానియా యూనివర్శిటీ ప్రెస్ అండ్ పబ్లికేషన్ మేనేజర్, ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్ -7 వారినుంచి పొందవచ్చును

పూర్తిచేసిన దరఖాస్తు పత్రాలు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్సు అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ కార్యాలయం ఉస్మానియా యూనివర్శిటీ హైదరాబాద్ -7 వారికి పంపాలి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.